Red. No. M 1111

సంపుటం 46 సంచిక 222

ఆంధ్రపత్రిక

FOUNDER DESOBHARAKA K. NAGESWARA RAO

THE ANDHRA PATRIKA - MADRAS

సోమవారం 22-2-1960

4 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రపత్రిక
చందా వివరములు: దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)

	రు. న.పై.		రు. న.పై.
సంవత్సరం కంటా	28 00	3 మాసముల కంటా	7 00
6 మాసముల కంటా	14 00	నెల కంటా పోస్టుద్వారా	2 50

నెలకంటా ఆఫీసునకుగాని ఏజంటునకుగాని కౌంటరుగా 2 40
విక్రయపరి పాదాదిగాల్లో 0.07న.పై ఆదివారం దినపత్రిక 0 18
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

2 GOOD LIFCO BOOKS!

లిటిల్ లిఫ్‌కో డిక్షనరీ (ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు)	లిఫ్‌కో ఆంగ్ల స్వబోధిని (తెలుగులో)
• 628 పేజీలు	• 504 పేజీలు
• ధర రు. 3.50	• ధర రు. 3.00
• పోస్టుద్వారా రు. 4.65	• పోస్టుద్వారా రు. 4.00

LIFCO, Madras-17: Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches: and Higginbothams, Rly. Stalls.

కేరళలో కాంగ్రెస్ ప్రజాసోషలిస్టుపార్టీలతోనే మిశ్రమ ప్రభుత్వం

తమకు మంత్రిపదవి అక్కర్లేదని ముస్లింలీగ్ ప్రకటన

తానుపిళ్లకు ముఖ్యమంత్రిత్వం

నిర్నిబంధంగా ప్రభుత్వాన్ని బలపరుస్తామని శ్రీ సీతీసాహెబ్ హామీ

తిరువనంతపురం, ఫిబ్రవరి 21: మంత్రివర్గంలో తమకు స్థానం అక్కరలేదనీ, కాంగ్రెసూ, ప్రజాసోషలిస్టుపార్టీ కలిసి ఏర్పాటుచేసే మంత్రివర్గాన్ని తాము బలపరుస్తారనీ కేరళ శాసనసభలో ముస్లింలీగు నాయకుడు శ్రీ కే. ఎం. సీతీసాహెబ్ నేడు ప్రకటించారు.

దీనితో మంత్రివర్గం కార్యాగారానికి వుండిన ప్రతిబంధకం తొలగిపోయినట్లు రాజకీయజ్ఞులు భావిస్తున్నారు.

తమ నిర్ణయాన్ని శ్రీ యు ఎన్. ధేబార్‌కూ, శ్రీ పట్టంతానూ పిళ్ళకు తెలిపినట్లు శ్రీ సీతీసాహెబ్ చెప్పారు. కాంగ్రెస్-ప్రజాసోషలిస్టు ప్రభుత్వాన్ని చేపరకుండా బలపర్చటానికి ఒప్పుకొంటున్నాము; అని ఆయన అన్నారు.

ఈ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులలో ఈ రెండు పార్టీల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడటం అనుచితమని మేము భావించాం. కాని చేతి పరిస్థితిని బట్టి కాంగ్రెస్-ప్రజాసోషలిస్టు ప్రభుత్వం ఏర్పాటుకు అడ్డం రాకూడదనే నిశ్చయించుకొన్నాము. తీసు ప్రతినిధులను నేను ఉదయం శ్రీ ధేబరినూ, శ్రీ తానుపిళ్ళనూ కలుసుకొన్నాము. కాంగ్రెస్‌తో కలిసి మంత్రివర్గం ఏర్పాటుచేయాలనింగా మేము శ్రీ తానూపిళ్ళను కోరాము.—అని శ్రీ సీతీ సాహెబ్ అన్నారు.

మంత్రివర్గ విస్తరణం సందర్భంలో ఇతరపార్టీలతో సంప్రతింపులు జరిగించటానికి ప్రజాసోషలిస్టుపార్టీ కిరీటు కార్యవర్గం నియమించిన అయిదుగురు సభ్యుల సంఘంలో ఒకరైన శ్రీ కె. టి. మీనన్ నేడుదయమే ఇక్కడికి వచ్చారు. ఆయనకూడా ముస్లింలీగు నాయకులతో సంభాషణలు జరిపారు.

తిరువాంకూర్ శ్రీ మీనన్ పత్రికల వారితో మాట్లాడుతూ, ముస్లింలీగు తిరువంబలి తాను ఇవతల వుండటానికి సిద్ధపడింది కనుక ఇక ప్రజాసోషలిస్టు పార్టీ కాంగ్రెస్ వారితో మిశ్రమ ప్రభుత్వంలో చేరటానికి ఆటంకం మేమీ లేదన్నారు. ఈ సమస్య ఇట్లా పరిష్కారం కావటం సంతోషకరమే యినా, ముస్లింలీగు మంత్రివర్గంలో స్థానమిస్తకపోవటం తమకు కష్టంగా వున్నదన్నారు.

ఈ మూడుపార్టీల కూడనసహకారం సరూపం ఇప్పుడు జరుగుతున్నాయి. అనంతరం వారితో సంప్రదింపులు వల్పడవచ్చు

మహమ్మద్ బాలెన్ పతీమణి ప్రధాని నెహ్రూకు మిత్రురాలైంది. 1958లో నెల్లూరు అయన అత్యుత్సాహం వ్యక్తం చేసింది. పశ్చిమ ఆసియా రతిగా వ్యవస్థలో భారత్ చేరేందుకు నెహ్రూకు ఒప్పించడానికి ఈమె సహాయపడినట్లు వార్తలు వచ్చాయి. పార్లమెంటు కార్యక్రమాలను పర్యటనలు విమర్శించారు.

మౌంట్‌బాటెన్ పతి మృతి

నిద్రలోనే శాశ్వతంగా కన్నుమూత

రెడ్‌క్రాస్ మన్ననలు పొందిన బ్రిటిష్ మహిళ

సింగపూర్, ఫిబ్రవరి 21:- బ్రిటిష్ రక్షణసలాహాదేత లార్డ్ మౌంట్ బాటెన్ పతిమణి బ్రిటిష్ ఉత్తరభారతదేశ రాజధాని అయిన జెస్సెల్టన్‌లో గత రాత్రి నిద్రలోనే పరమపదించినట్లు ఇక్కడి బ్రిటిష్ కమిషనర్ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఈమె వయస్సు 58 సంవత్సరాలు.

కాందిశీకుల సముద్ధరణ, క్షత గాత్రులకు సహాయంవంటి కార్యక్రమాలలోను, గరల్ గైడ్సు ఉద్యమంలోను ఈమె ప్రముఖ పాత్ర వహించింది. వివిధదేశాల రెడ్‌క్రాస్ సంస్థలు ఈమె సేవకు ప్రశంసాభిన్నంగా పతకాలు బహూకరించినవి.

మౌంట్‌బాటెన్ పతిమణి ఈనెల జెస్సెల్టన్‌నుంచి సింగపూర్‌కు రావలసి వున్నది. గతిరాత్రి నిద్రలో మూసిన కన్నులు తిరిగి తెరవలేదు.

లేడీ మౌంట్ బాటెన్ ఫిబ్రవరి 17 నుంచి బోర్నియోలో పుర్యటిస్తున్నది. పెయింట్ జాన్స్ అండ్ బ్లైన్స్ ట్రైగైడ్ స్థానికి యూనిట్‌లను ఆమె పరీక్షిస్తూ వున్నది. 1942 నుంచి ప్రతిటోకు ఆమె ప్రధానాధికారిణిగా కూడా.

లార్డ్ మౌంట్ బెంబ్రుక్ యు.కె. ఎడ్విన్ సంధియా మౌంట్ బాటెన్ 1901 నవంబర్ 25 న నేదీన జన్మించింది 1922 లో గ్రీకు నాకాదళానికి చెందిన రాజకుటుంబీకుడు లెఫ్టినెంట్ లూయీ మౌంట్‌బాటెన్‌ను పరిణయమాడింది మిగతా వివరాలు అప్పిల్లు. 1947 లో లార్డ్ మౌంట్‌బాటెన్ భారతదేశ వైస్రాయిగా వుండి స్వాతంత్ర్యపథ పరిష్కారానికి దోహదపడినారు.

మౌంట్‌బాటెన్ పతిమణి 1939 నుంచి పెయింట్ జాన్ అండ్ బ్లైన్స్ కృషిలో పాల్గొంటున్నది. ఈ సంస్థ నర్సింగ్ కొరకు, డిఫెన్సులు చీఫ్ సూపరింటెండెంట్ పదవిని 1942 లో అధిష్ఠించింది.

భారతదేశంతో పన్నిహిత సంబంధం

నెల్లూరుజిల్లా శ్రీహరికోటలో యానాదిస్త్రీలలో ఉత్తమసేవకురాలికి గవర్నర్ శ్రీ భీమసేన్ నిచార్ వస్త్రాలు బహుమతిగా ఇచ్చారు.

రాష్ట్రస్థాయిలో స్త్రీ విద్యా మండలి

ప్రభుత్వం ఆలోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 19: పాఠశాల స్థాయిలో బాలికలకు కేంద్రం ఏర్పాటుచేసిన పథకాలలో యువతులకు విద్యనుగురించి ప్రభుత్వము రాష్ట్రస్థాయిలో స్త్రీ విద్యా మండలిని వెల కొల్పటానికి ఆలోచన చేస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి ఇవాళ శాసనసభలో ప్రకటించారు.

శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ ప్రశ్నకు సమాధానం ఇస్తూ విద్యాశాఖ మంత్రి ఇలా అన్నారు: రాష్ట్రంలో ఇంతవరకు స్త్రీ విద్యను గురించి ప్రస్తుతం వున్న ఏర్పాటులతో సేకృషి జరుగుతుంది. ఈ జరగను బట్టి బాలికలకు ఉపకారవేతనాలు కూడా ఇస్తున్నాము. 1959-60 లో ఇంగువనిమిత్తం రాష్ట్రంలో వున్న 30 విద్యాసుండలాలకు మండలం ఒకటికి 10 వేలు చొప్పున మంజూరు చేశాము.

రైళ్లలో స్త్రీలకు కొత్త రక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రైళ్లలో అడవారిపై జరిగే దాడులను అరికట్టే లక్ష్యంతో రైలును ఆపే గొలుసుకు అదనంగా ఒక బటనును ఉత్తర రైల్వేవారు ఏర్పాటుచేశారు ఢిల్లీ-లక్నో ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ పశ్చిమ్‌కోస్ మెయిల్‌లకు ఈ కొత్తరకం పుష్‌బటన్ ఏర్పరచారు. అది ఎలా పనిచేస్తుందో మీసి మరికొన్ని రైళ్లలో కూడా అట్టి సౌకర్యాలు కలుగచేస్తారు.

పుష్‌బటన్, చేతికి అందే ఎత్తులోనే వుంటుంది. ప్రమాదం సంభవించినప్పుడు నొక్కితే గార్డు గదిలో ఎర్రదీపం వెలుగుతుంది. ఆయన రైలును ఆపరలుగా బాడు బటన్ నొక్కిన పెట్టె బైట ఎర్ర బిళ్ళ పడుతుంది

రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలకు రు 1 లక్ష మంజూరు

శతవార్షికోత్సవాలు ప్రారంభం

చేస్తూ శ్రీ సి.డి. దేశముఖ్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, ఫిబ్రవరి 21: విశ్వవిద్యాలయాల ధన సహాయ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్ నిన్న సాయంత్రం ఈ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల శతాబ్ది ఉత్సవాలను ప్రారంభిస్తూ, రు 1 లక్ష విరాళం ప్రకటించారు. ధనసహాయ సంఘం అనుమతికి లోబడి, ఈ ధనాన్ని కళాశాలకు సంబంధించిన ఏ అభివృద్ధి పథకంకోసమైనా వినియోగించుకోవచ్చు.

విశ్వవిద్యాలయాల ధనసహాయ సంఘం ఏదైనా ఒక పథకంకోసం కొంతడబ్బు మంజూరు చేసినప్పుడు సాధారణంగా ఆ యా సంస్థలు స్వయంగా కొంతధనం సేకరించుకోవలసిఉంటుంది. ఇప్పుడు మంజూరయిన ధనానికిమాత్రం అలాంటి నిబంధన ఏమీలేదు ఈ ధనంతో సుమారు 150 మంది విద్యార్థులకు వసతి సదుపాయాల కలిగించేందుకు ఒక వసతిగృహాన్ని నిర్మిస్తారని విశ్వసనీయంగా తెలిసింది. ప్రస్తుత వసతిగృహంలో 100 మంది విద్యార్థులకు వసతిసదుపాయాలుఉన్నాయి కాని, ఇది చాలటంలేదు.

ప్రత్యేకంగా నిర్మించిన బ్రహ్మాండమైన పరిధిలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి సుమారు 10 వేలమంది ప్రజలు పాల్గొన్నారు. విదేశీయులైన పెక్కుమంది పూర్వవిద్యార్థులు, పురప్రముఖులు హాజరయ్యారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ వి. ఎస్. కృష్ణగారు అధ్యక్షతవహించారు. ప్రారంభగీతంతో కార్యక్రమం ప్రారంభమైనది. ప్రస్తుత విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ ఉదితుభాస్కర్ దంపతులకు, శ్రీకరులకు స్వాగతం చెప్పారు.

ఉత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ కేంద్రమంత్రులు శ్రీయుతులు మొరార్జీదేశాయ్, కె. సి. రెడ్డి, ఎ. కె. సేన్, బి. గోపాల రెడ్డి, బి. వి. కేశ్కార్, బి. ఎన్. జూనాగఢ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కొకా సుబ్బారావు, రాష్ట్రగవర్నరు శ్రీ భీమసేన్ సచార్, కాకినాడ ఎఫ్ ఆ న్యాయమూర్తి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, కాకినాడ మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, రాష్ట్రమంత్రులు శ్రీయుతులు ఎన్. టి. పట్టాభి రామారావు, అల్లూరి సత్యనారాయణరాజు, ఎ. వి. సుబ్బారెడ్డి, కృష్ణమనందిరెడ్డి, ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరి, కేంద్రగవర్నరు శ్రీ బి రామకృష్ణరావు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరం, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ప్రభృతులు సందేశాలు పంపారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ సందేశంలో ఇలా పేర్కొన్నారు: "కళాశాల శతాబ్ది ఉత్సవాలు శ్రీ దేశముఖ్ అధ్యక్షతతో జరుగుతున్నాయని

3 వ పేజీ చూడండి

సంస్థను వదలివెళ్లినవారిని కాంగ్రెస్‌లో చేర్చే ప్రయత్నం

ప్రదేశ్ సంఘాధ్యక్షుని హామీ

హైదరాబాదు ఫిబ్రవరి 21: కాంగ్రెస్ సంస్థ నుంచి వెళ్ళిపోయిన వారందరినీ తిరిగి కాంగ్రెస్‌లో చేర్చడానికి సాయశక్తులా ప్రయత్నిస్తానని నూతన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తంరెడ్డి ఈ ఉదయం పత్రికా విలేఖరులు సమావేశంలో చెప్పారు.

ఇందుకు కొంతకాలం పట్టవచ్చునని ఇవ ప్రభుత్వం ఏరపరిచేది లేదని, సంస్థ వదలి వెళ్ళినవారుండి అనుకూల సమాధానం లేకపోయినా వారిని సంస్థలోకి రప్పించడానికి ప్రయత్నిస్తూనే ఉంటానని ఆయన అన్నారు.

ఈనెల డా॥ చెన్నారెడ్డి పేరు చెప్పకపోయినా, కాంగ్రెసు వదలి పోయినవారితో కొన్నాళ్ళ బట్టి ఏదో ఒక రకంగా సంప్రదింపులు జరిగాయన్న వదంతి శ్రీ నరోత్తంరెడ్డి కొట్టివేయలేదు. నిజాంతో సంబంధాలైన వేరొకరు వల్ల వెళ్ళిపోలేదు గాబట్టి వారందరూ తిరిగి కాంగ్రెస్‌లో చేరడానికి పెద్ద ఇబ్బందేమీ ఉండదని ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ పని, ప్రాంతాలవారీగా సమర్థులు కార్యకర్తల సమన్వయ పంపకాలు చేయడమువుతుందని చెప్పారు మంత్రి వెంకటరాజారావు నీవు ప్రాంతం. శ్రీ ఎ. బి. రాజు కొస్తాజిల్లాలు, శ్రీ పెమ్మరాజు వెంకటరావు తెలంగాణ ప్రాంతం వ్యవహారాలు చూస్తారు. ఇలా ప్రాంతీయంగా కాంగ్రెస్ పనిని కేటాయించి నట్లయితే, ప్రజలలో ప్రాంతీయ భేదాలకు అవకాశం ఉండదని అన్నారు.

ఈ సమస్యలు కార్యకర్తలు అనవసరమైన వీరి సహాయంలో తీసివేసి పనిచేయగలుగుతారని ఆంటూ, శ్రీ మంత్రి వెంకటరావు కార్యకర్తలలో ఒకరుగా ఉండటానికి అంగీకరించి నందుకు సంతోషంగా ఉందన్నారు.

ఆటం బాంబు శాస్త్రజ్ఞుడు మార్టిన్ స్కేన మృతి

చికాగో, ఫిబ్రవరి 21, అటం బాంబును కనిపెట్టడంలో తోడ్పడిన సుప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు డా॥ మార్టిన్ స్కేన్ నిన్న ఉదయం నధిపోయాడు. చాలా కాలంగా ఈయనకు గుండెజబ్బుతో బాధపడుతున్నారు. వయస్సు 57 సం.

"ఆహార ధాన్యాల ధరలు గురించి భయపడకు. మరో ఐదేళ్లు ఓపిక పట్టావంటే మూడో ప్రణాళిక ఆఖరు కల్లా తగ్గిపోతాయి."

బొంబాయి రాష్ట్ర విభజన

ఆస్తిపాస్తుల పంపిణీకి పంత్ మధ్యవర్తిత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: బొంబాయి రాష్ట్ర విభజన సందర్భంలో ఆస్తిపాస్తుల పంపిణీని శ్రీ గోవింద వల్లభ్ పంత్ మధ్యవర్తి నిర్ణయానికి వదిలివేసిన తారని తెలిసింది.

ఈ విషయమై తుది సంప్రతింపులు వచ్చేవారం యిక్కడ జరగబోతున్నాయి. బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ దేవాక్, ఆర్థిక మంత్రి శ్రీ తేవరాజ్ మెహతా రేపు ఇక్కడికి వస్తున్నారు.

బొంబాయి గవర్నరు ఇవ్వాళే కొత్త రాష్ట్రాల రాజధానులకు నిర్దేశించిన స్థలాలు ప్రభుత్వానికి సరియైన మార్కెటు సరఫరాకు లభించేటట్లు చేయటానికి వీలుగా ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

చైనాకు నేపాల్ ప్రధాని ప్రయాణం

ఖాట్మండు, ఫిబ్రవరి 20: నేపాల్ ప్రధానమంత్రి శ్రీ బి. పి. కొయిరాలా, మార్చి 6, 7 తేదీలలో చైనా వెడుతున్నారు. ఇదివరకటి కార్యక్రమం ప్రకారం ఆయన మార్చి 20 న చైనాకు వెళ్ళవలసి ఉంది. ఈలోగా సోవియట్ ప్రభుత్వం ఆయనను రష్యా రావలసిందిగా ఆహ్వానించడంచేత, కొంచెం ముందుగానే చైనా వెడుతున్నారు.

టర్కీ, ఇరాన్, పాకిస్తాన్‌లకు ఉమ్మడిగా 'కస్టమ్స్' సమాఖ్య

మూడురాజ్యాల అధినేతల ఆలోచన

కరాచీ ఫిబ్రవరి 20: ఇరాన్ రాజు, టర్కీ అధ్యక్షుడు పాలాల్ బేయార్, పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ తమ మూడు దేశాలకు కలిపి, ఉమ్మడి మార్కెట్ గాక పోయి నా ఒకరకం కస్టమ్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

ఇరాన్ రాజు, టర్కీ అధ్యక్షుడు ఒక వారంపాటు పాకిస్తాన్‌లో గడపడానికి వచ్చారు. వారిరువురితోనూ, పాకిస్తాన్ అధ్యక్షుడు గంటకు పైగా రహస్యమంగా చర్చలు జరిపినట్లు అధికార వర్గాలవారు చెప్పారు.

ఉమ్మడిమార్కెట్, లేదా కస్టమ్స్ యూనియన్ ఏర్పాటు చేసుకోడానికి ఇరాన్ పాకిస్తాన్‌లు సుముఖంగా వున్నవనీ, అఫ్ఘనిస్తాన్‌కూడా ఇందులో చేరవచ్చని ఈ వర్గాలవారంటున్నారు.

సెంటో (సెంటరల్ బాగ్దాద్ కూటమి) లోని మూడు ముస్లిం రాజ్యాలు-ఇరాన్, పాకిస్తాన్, టర్కీలు అధిపతులు-రక్షణ అమెరికాల ప్రస్తుత సంబంధాలనూ, ఇరుగుపొరుగువారి విధానాలు ఎట్లా ఉండాలి అనే విషయం చర్చించారు. ప్రాచ్యమధ్య ఆసియా రాజ్యాధిపతుల సమావేశం. వైస్ఛేట్ తిరుగుప్రయాణంలో అఫ్ఘనిస్తాన్ సందర్శనం ఈ మొదలగు వాటిని గురించి కూడా ఈ ముగ్గురు చర్చించినట్లు తెలిసింది. ఈ సమావేశాల సందర్భంలో టర్కీ విదేశాంగ మంత్రి ఫతిన్‌కోప్రులూ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మంజూరులూఖాదిరీ ఆర్థికమంత్రి పోయిలీలు హాజరుగా ఉన్నారు.

మీరు చదవ దగ్గవి

జీవితరహస్యాలు:-ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు వెంటనే తెలుసుకోవలసిన అనేక కొత్తవిషయాలున్నాయి. వెల రు. 3-50.

యువతీ:-యువతులను గురించి మీరెప్పుడూ కని విని ఎరగని అనేక మరుగైన విషయాలమయం. వెల రు. 3-50

సంతానం:-దాంపత్య జీవితాన్ని కడుపుతూకూడా సంతాన నిరోధానికి 22 సహజ మార్గాలు. వెల. రు. 3-50.

చిత్రపటములు:- సబ్బులు, స్నానాలు, తిలు మొదలుగల 200 రకాల పరుగులను చౌకగా చేసుకొని పద్ధతులు. వెల రూ. 3-50.

ఆత్మజ్ఞానము:-శరీరాంతరం ఆత్మనుగురించి, యిదివరకెవ్వరికీ తెలియనివి; పరిశోధకులు కొత్తగా కనుగొన్న అద్భుత విషయాలు. వెల. రు. 2-50.

ఉద్యోగదర్శిని:-మన దేశంలోనున్న అన్నిరకాల ఉద్యోగాలు, వాటికి కావలసిన అర్హతలు, పొందేమార్గాలు. వెల రూ. 5.

విద్యాదర్శిని:-మనదేశంలో చెప్పే 200 రకాల చదువులు, వాటివల్ల వచ్చే ఉద్యోగాలు, లాభాలు, అవి చెప్పే కాలేజీలు మొదలయిన సర్వవిద్యావివరాలు వెల రూ. 5.

పైవాటి గురించి ఎం.యస్ మూర్తి M.A., పుస్తకంగూడా పంపవలసినదేమీ లేదు. పోస్టు ఖర్చులు ఉచితం. గదివిప్రయోజనాలు, నెల్లూరు (ఆంధ్రప్రదేశ్) ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీ యింటికి పంపబడును.

SWASTIK

ది రాయలసీమ మిల్సు లిమిటెడ్

ఆదోని, కర్నూలు జిల్లా

నోటీసు

ది రాయలసీమ మిల్సు లిమిటెడ్ సంస్థ వారి పరుగాలుగల వార్షిక సర్వసభ్య సమావేశము, రాయలసీమ, ఆదోని తుంగభద్ర నదీ ఆదోని పట్టణం నందలి రిజిస్టర్డు ఆఫీసులో 1960 మార్చి 24 వ తేదీ గురువారం ఉదయం 11 గంటల (ఐ. టి.) కు, భోజనాలందాక కడుడిగా పాసు చేయబడిన నోటీసులో తెలుపబడిన విషయముల మీద సాధారణ వ్యవహారములు జరగవలసినవి. సమావేశము కొనసాగదని యింగువెంట నోటీసు యివ్వడమైనది. కనుక ఇదే వాటాలకూర్చుదారు పుస్తకములన్నిటిని ఇదే ఫిబ్రవరి 18 వ తేదీ నుండి మార్చి 31 వ తేదీ వరకు రెండురోజులు కలిపి మూసియుంచబడును.

బోర్డు ఆజ్ఞతో,

ఆదోని, తే 11-2-60 ది.

కె. రామకృష్ణ సీనియర్ పార్టనర్, మేనేజింగ్ ఏజెంట్లు.

ఎం. సోమప్ప, సీనియర్ పార్టనర్, మేనేజింగ్ ఏజెంట్లు.

వ్యాపారానుకూలమైన నివాసి

విజయవాడ, శివాలయంవీధిలో ఒక పెద్ద సాఫ్టుడ్ బిగ్ స్టాతి విలభించును. సాకు రు. 175 లు అద్దె. వివరములకు, హైదరాబాద్ పబ్లిసిటి, అఫ్జల్ గంజ్, హైదరాబాద్‌కు వ్రాయగోరడమైనది.

అమ్మకము

డాడ్జి కే ఇడబ్ల్యు బస్సు ఫుల్ ఫార్వర్డ్ పెర్మిట్సు ఇంజను, 44 సీట్లు. ఎఫ్.సి కి కెంటు, మంచి కండిషనులోనున్న బాడీ. డబుల్ టైర్ 8 టన్నుల్ సీట్లకు బ్యాక్ కు డబిలస్ కమ్లు - మంచి ఫ్రాంటింగ్ కండిషనులోనున్నది. వివరాలకు వి సుబ్రహ్మణ్యం, నెం. 6. సుబ్రమణియా మిక్కోయిల్ వీధి, మద్రాసు-15

టెండరు నోటీసు

పామర్రు పోట మున్సిపాలిటికి 1960-61 సంలిపు కొరకు సీప స్టేషనరీ సరియు ప్రింటింగు పనులు చేయుటకు తి27-2-61 పాయంత్రం 4 గంటలవరకు నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సాయంత్రం 4-30 లకు తెరువబడును. టెండరు ఫారం 1 కి 1 రూ॥ చొ॥ చెల్లించి ఆఫీసునుండి పొందవచ్చును. ప్రింటింగు పనులకు రూ. 25/- మరియు స్టేషనరీ పొదుపులకు రూ. 50/-చొ॥ డిపాజిట్టు చెల్లించి, సదరు రసీదు టెండరుకు జత పర్చవలెను. సరావత్తు లేని టెండర్లు పరిశీలింపబడవు. వివరములు మున్సిపలు ఆఫీసునుండి పొందవచ్చును.

యం. వి. సత్యనారాయణ,
కమీషనర్ ఇన్‌ఛార్జి
పామర్రు పోట మున్సిపాలిటీ.

వేలంనోటీసు

ఏలూరుతాలూకా, పెదపాడుపంచాయితీసమితి యాజమాన్యమునగల పెనుమాకలంక పెదఎడ్లగాడిరేవులో 1-4-60 నుండి 31-3-61 వరకు సుంకముల వసూలుచేసుకొనుహక్కు, ది 26-2-60 తేదీని మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ పర్చురులోని సత్రంవద్ద పెదపాడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు, విధులు తెలియుచేయు నోటీసులు సమితి ఆఫీసునందు, శ్రీ పర్చురాగ్రామ పత్రికద్వారను, యితర సరప్రదేశములందును ప్రచురణచేయబడినవి. సరియు వివరములు తెలుసుకొన దలచినవారు సమితి ఆఫీసులో పనిచేయు వేళల వచ్చి తెలుసుకొనవచ్చును.

(సం) ము. పల్లంరాజు,
బ్లాక్ డెవలప్‌మెంటుఆఫీసరు పెదపాడు.

జావా, బలి ద్వీపాలలో కృష్చేవ్ పర్యటన

జకార్తా, ఫిబ్రవరి 19: జావా, బలి ద్వీపాలలో వారం రోజులపాటు పర్యటించే నిమిత్తం సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృష్చేవ్ నేడు ఇక్కడనుంచి బయల్దేరారు.

కావలెను

పనిచేస్తున్న ఒక స్టూడియోకు. విద్య. ఉత్సాహం గల ఒక టెల్బుమన్-కమ్-ఫోటోగ్రాఫర్ నెలకు రు. 125 వేతనం పై కావాలి. Studio Kamalalaya, G. T. Road, Asansol

ఉద్యోగులు

ఇంటర్ ప్యూకు పిల్చినవారు ఇప్పటికీరాని పక్షమున, క్రొత్తవారు రు. 70+40 పై కావాలి. ఖాళీలు 6. రూల్స్‌కు రు. 2 ఎం. ఓ. చిత్తరంజన్ ఎంటర్ ప్రైజెస్. హైదరాబాద్-1కి పంపాలి. ఇంటర్వ్యూ చార్జీ లివ్వబడును.

డాక్టర్ డిగ్రి పొందండి!

ఇంటిలో తిరికగా కూర్చొని వుండేవుడు, పోస్టల్ బ్యూపన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీగు డిప్లామా పొందవచ్చును. ఉచిత ప్రాస్ పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College, (AM) Jullundur City.

శ్రీ భగవద్గీత: ఎడమవైపు శ్లోకములు, కుడివైపు శ్రీ రామానుజ భాష్యరీత్యా విశేషార్థములతో తాత్పర్యము రు1-25.

ఆంధ్ర మహాభారత రత్నములు: 800 మంచి మంచి పద్యములు. లముటీక, నీతివాక్యములు. రు 1. పోస్టుఖర్చు వేరు. నా ఇతర గ్రంథాల కాటలాగు ఉచితము. తమ్మారు నరసింహాచార్యులు, నీలారామపురము, గద్దలగుంటపోస్టు, ఒంగోలు.

వేలంనోటీసు

నంద్యాల డివిజన్ ఫారెస్టు ఆఫీసరు గారిచే 2-2-1960 తేది ఉదయం 9 గంటలకు కర్నూలుజిల్లా ఆత్మకూరులో సుమారు 15000 ఘ. అ. వల్లమడి వెదురు. వల్లమడ్డి, యేగి, చేరుధ్వజస్తంభములు. బగ్గరాకు 250 ఘ. అ, లాట్లుగా వేలం వేయబడును, ఇందుకు ధరావతు లాటుకు రు. 3.0/- మాత్రం. తెక్కిన వివరములకు ఆత్మకూరు గవర్నమెంటు డిపో. కేంజరుగారినుండి తెలిసికొనవచ్చును. ఇ. చిన్నస్వామి,
జిల్లాఫారెస్టు ఆఫీసరు, నంద్యాల.

టెండరు నోటీసు

కవులూరు పంచాయితీ, విజయవాడ తాలూకా

ఈ పంచాయితీకి సంబంధించిన యీ క్రింద వివరింపబడిన పనులకు సీలు చేసిన టెండర్లు ది 29-2-60 వ సాయంత్రము 3 గంటలకు తీసుకొనబడును, అదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును. వివరములకు పంచాయితీ ఆఫీసునందు పని చేయుకాలంలో తెలిసికొనవచ్చును.

	యస్టిమేటు.	డిపాజిటు.
1. మెయిన్‌రోడ్డు మెరుగుచేయుట	రూ. 1280/-	65/-
2. బొర్రావారి బజారు క్వారీ రబ్బీను చేయుట	620/-	35/-
3. చెరువుకట్టప్రక్క మెరుగురోడ్డుకు పైదుత్రివ్వుట	170/-	10/-

డిపాజిట్టు చెల్లించిన టెండర్లు మాత్రమే తీసుకొనబడును.

కవులూరు. 19 2-60. } గుదే తిరుపతిరావు, ప్రెసిడెంటు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 18

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, విజయవాడవారు యీ క్రింది పనులకు 4-4-1960 తేదీ మ॥ 12 గంటలవరకు సీలువేసిన టెండర్లు దాఖలు చేయగోరుచున్నారు.

పనుల నెం.	పని వివరము	పని ఎస్టిమేటు సుమారు విలువ	చెల్లించవలసిన బయానా
		రు.	రు.
1.	పామర్రు పోట - పిఠాపురం సేక్షనులమధ్య క్రొత్తగా క్రాసింగ్ సేఫన్ యేర్పాటుచేయుట (అనగా ప్రస్తుతం చంద్రపాలెం హాల్టు)	1,08,645	8,109
2.	తురి - గుల్లిపాడు స్టేషనులమధ్య క్రొత్తగా క్రాసింగ్ స్టేషన్ యేర్పాటు చేయుట	1,26,812	8 789
3.	గుల్లపరం హాల్టు - క్రాసింగ్ స్టేషన్‌గా మార్చుట	1,21 268	8,688
4.	అవకాపల్లి - విజయవాడ డివిజన్ - పుట్ ఒవర్ బ్రిడ్జి, సెకండ్ బూపు. మెయిన్ లైన్ ప్లాట్ ఫారమును పరెండ్ ప్లాట్ ఫారంగా మార్చుట.	1,01,424	8,048
5.	విజయవాడ డివిజన్ - విజయవాడ పట్నం నారాయణపురంవద్ద 1వ పైపు నిబ్బంది నివాస గృహములు 40 యూనిట్లు. (డాబా మరియు 87 యూనిట్లు, ఆర్.సి.సి. ఫ్లోరింగ్, ఆర్.సి.సి. రూఫింగ్‌తోను - 8 యూనిట్లు కడపగాతి పైకప్పుతోను) కట్టుటకు	1,04,929	3,148
6.	విజయవాడ డివిజన్ - రాజమండ్రి - ప్రస్తుతమున్న బిల్డింగుపక్క మారుగా క్రొత్త హెల్తు యూనిట్ కట్టుట	76,243	2,287

షరా:- 1. టెండరు ఫారములు విక్రయించుటకు ఆఖరు తేది 1-4-1960 మ॥ 8 గంటలు.

2. చీఫ్ కమర్షియల్ మేనేజరు, మద్రాసు లేక డివిజనల్ సేమాపర్ విజయవాడ వారిచే బయానా సొమ్ము తీసికొనుటకు ఆఖరు తేది 2-4-1960 మ॥ 12 గంటలు.

3. చీఫ్ కమర్షియల్ మేనేజరు, మద్రాసు, లేక డివిజనల్ సేమాపర్ విజయవాడ వారు యీ క్రిందివ్రాయబడిన యే సేవను మాస్టరుగా నీ పైపనులలో ఒక్కొక్క పని ఒక్కొక్క టెండరుఫారం ఖరీదు క్రింద రు 10 వంతున కొనితెచ్చి పూర్తిగా రాసి దాఖలు చేసి. డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) విజయవాడ, వారి ఆఫీసునుండి టెండరు ఫారములు పొందవచ్చును.

4. టెండరు ఫారములకు చెల్లించిన మొత్తము యే పరిస్థితిలో కూడా వాపసు చేయబడదు. ఇతర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) విజయవాడ, వారి ఆఫీసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

క్రీడారంగం

జాతీయ హాకీ పోటీలు:

ఫైనల్ లో సర్వీసెస్: బెంగాల్ పై గెలుపు

రైల్వేలజట్టుచే మహారాష్ట్ర ఓటమి

కలకత్తా, ఫిబ్రవరి 20: జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ టూర్నమెంటులో నేడు సర్వీసెస్‌జట్టు 2-1 గోల్సుతో బెంగాల్‌ను ఓడించి ఫైనల్ చేరుకొన్నది. సర్వీసెస్ ఫైనల్ చేరుకొనడం ఇది ఆరవ పర్యాయం.

అంతకుముందు క్వార్టర్‌ఫైనల్ రౌండులో మూడవపారి జరిగిన పోటీలో రైల్వేలజట్టు 3-0 గోల్సుతో మహారాష్ట్రను ఓడించినది.

సర్వీసెస్ బృందం నేడు అన్ని విధాలా ఎదిరి పక్షం కన్న మిన్నగా ఆడినారు. హాల్స్ విశేషమైన సామర్థ్యం ప్రదర్శించారు. ముఖ్యంగా రైట్ హాఫ్ జెకముఖ్ అందరికన్న గొప్పగా ఆడినారు.

బెంగాల్ హాస్పు ఆట ఇందుకు భిన్నంగా ఉన్నది. ఒలింపిక్ రైట్ హాఫ్ క్లాడియస్ మొదటి నుంచి చివరి వరకు ఎదిరి పక్షంవారి దాడులు నిరోధించడంలో నిమగ్నమై ఉన్నాడు. కనుక ఫార్వర్డ్సును తోడ్పడలేక పోయారు.

బెంగాల్ రైట్ ఇన్ అన్వర్ అహ్మద్‌ను సర్వీసెస్ బాస్సు కదల నివ్వలేదు. తతిమ్మా వారిలో సెంటర్ ఫార్వర్డ్ గురుదర్శన్‌సింగ్, రైట్ అవుటు ఖుద్దూస్ మాత్రం గోలు చేయడానికి ప్రయత్నిస్తూనే వచ్చారు.

ప్రథమార్థంలో మూడవ నిమిషంలోనే సర్వీసెస్ తిరఫున లెఫ్ట్ అవుటు బోలా పెవాల్టీ కార్నర్ ఆధారంగా గోలు చేశారు. ద్వితీయార్థంలో 21వ నిమిషంలో పెవాల్టి బుల్లీలో దక్షుఖ్‌ను తప్పించుకొని బెంగాల్ లెఫ్ట్ ఇన్ సురేందర్ సింగ్ గోలు చేయడంతో ఉభయపక్షాలు సమఉజ్జీలయి వి. 29వ నిమిషంలో సెంటర్ ఫార్వర్డ్ హరిపాల్ లాంగ్ కార్నర్ ఆధారంగా గోలు చేసి సర్వీసెస్‌కు విజయం చేకూర్చినారు.

రెండు పర్యాయాలు రైల్వేలజట్టుతో సమఉజ్జీ అయిన మహారాష్ట్ర బృందం ఈ పోటీల్లో నిరంతరాయంగా దాడులు జరిపినా తిరువాతి తరువాత ఎదిరిపక్షం వారి ఎత్తులను ప్రతిఘటించలేకపోయారు, రైల్వేల సెంటర్ ఫార్వర్డ్ ఎర్నస్ పెబాస్టియన్ ఉభయార్థాలలోను ఒక్కొక్క గోలు, లెఫ్ట్ ఇన్ ప్యారాసింగ్ ఒక గోలు చేశారు.

ఉడ్‌కాక్ పై కృష్ణన్ గెలుపు

సి. సి. ఐ. టెన్నిస్ సింగిల్స్ ఫైనల్స్

బొంబాయి, ఫిబ్రవరి 20: భారత క్రికెట్ (సి. సి. ఐ.) నిర్వహిస్తున్న ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో నేడు ఆసియా, జాతీయ ఛాంపియన్ రామనాథన్ కృష్ణ 6-4, 10-8 స్కోర్లతో వారెన్ ఉడ్‌కాక్ (ఆస్ట్రేలియా)ను ఓడించారు.

మ్రీలు సింగిల్స్ ఫైనల్ లో ఫుమారి మిమో అర్నాల్డ్ (అమెరికా) 4 6, 6-4, 6-2 స్కోర్లతో ఫుమారి ఎమ్. హెలియర్ (ఆస్ట్రేలియాను)ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్ లో ఫుమారి హెలియర్, ఉడ్‌కాక్ 4 6, 6-1, 6-2 స్కోర్లలో కుమారి అర్నాల్డ్, ఎడ్రియన్ చే (రొడీషియా) లను ఓడించారు.

రన్‌జీట్రోఫీ క్రికెట్

సర్వీసెస్‌కు ఉత్తర మండలం ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రన్ జీ ట్రోఫీ క్రికెట్ టూర్నమెంటు ఉత్తర మండలంలో ఢిల్లీ రైల్వే జట్టుకు మూడు రోజులుగా ఇక్కడ సాగుతున్న లీగ పోటీ నేడు డ్రా అయినది.

ఈపోటీ డ్రా కావడంతో సర్వీసెస్‌కు ఉత్తరమండలం లీగ్ ఛాంపియన్‌షిప్ లభించినది. సర్వీసెస్ మొత్తం అయిదు పోటీలలో 36 పాయింట్లు సంపాదించినది, ఢిల్లీ జట్టు కార్యక్రమంకూడా ముగిసినది. ఢిల్లీ జట్టు 35 పాయింట్లు సంపాదించి రెండవస్థానం ఆక్రమించినది. రైల్వేల జట్టు 21 పాయింట్లుమాత్రమే సంపాదించినది. రైల్వేలజట్టు ఇంకా పశ్చిమ పంజాబ్‌తో పోటీలో పాల్గొనవలసి ఉన్నది.

స్కోరు వివరాలు:

రైల్వేలజట్టు—99; 320 (ఎస్. జె. కంటాక్కర్ 100, ఎ. జోయ్ 103 ఎమ్. మెహరా 52, పి. భండారి 42 పరుగులకు మూడు, రాజేంద్రపాల్ 15, పరుగులకు నాలుగు).

ఢిల్లీ—153; అరు వికెట్లకు 162 (సీతారాం 28, పి. బి. మథుర్ 88 నాట్ అవుటు. గుల్జ్ 5 రన్స్ 29 నాట్ అవుటు; బాలూగుప్తే 59 పరుగులకు మూడు, ఎమ్. మెహరా 21 పరుగులకు రెండు).

మహారాష్ట్ర గుజరాత్‌ల పోటీ

అహ్మద్‌నగర్, ఫిబ్రవరి 20: రన్‌జీ ట్రోఫీ క్రికెట్ టూర్నమెంటు పశ్చిమ మండలంలో మహారాష్ట్రతో నేడు ఇక్కడ ప్రారంభమైన లీగ్ పోటీలో గుజరాత్ జట్టు 147 పరుగులకు అవుటు అయింది. ఆట ముగిసేసరికి మహారాష్ట్ర జట్టు మూడు వికెట్లు నష్టానికి 88 పరుగులు చేసినది.

స్కోరు వివరాలు:

గుజరాత్ మొదటి ఇన్నింగ్సు- 147 (ఎ. పటేల్ 40; నడ్కర్ణి 34 పరుగులకు నాలుగు, పదానంద్ మెహరోల్ 34 పరుగులకు మూడు).

మహారాష్ట్ర మొదటి ఇన్నింగ్సు—మూడు వికెట్లకు 88.

ఇంగ్లండ్ తో మూడవ టెస్టు

వెస్ట్ ఇండీస్ 353 పరుగులకు ఆవుటు

కింగ్‌స్టన్ (జమైకా), ఫిబ్రవరి 20: ఇంగ్లండుతో ఇక్కడ సాగుతున్న మూడవ క్రికెట్ టెస్టులో నాలుగవ రోజు నేడు వెస్ట్‌ఇండీస్‌జట్టు మొదటి ఇన్నింగ్సులో 353 పరుగులకు అవుటు అయినది. ఇది ఇంగ్లండు మొదటిఇన్నింగ్సు స్కోరుకన్న 76 పరుగులు అధికం. ఆట ముగిసేసరికి ఇంగ్లండుజట్టు రెండవ ఇన్నింగ్సులో వికెట్ నష్టంలేకుండా 65 పరుగులు చేసినది.

నేడు లంచ్ వేళకు వెస్ట్ ఇండీస్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 329 పరుగులు చేసినది. గార్ ఫీల్డ్ సోబర్స్ 147 పరుగులు చేశారు. సోబర్స్ మొత్తం అరుగంటలు 11 నిమిషాలు బాట్ చేశారు. ఒక సిక్స్, 21 బౌండరీలు కొట్టినారు.

లంచ్ తరువాతి సెషనుగా పరుగులు చేయ ప్రయత్నించి వెస్ట్ ఇండీస్ జట్టు ఒక గంట 22 నిమిషాలలో కేవలం 54 పరుగులకు తతిమ్మా ఏడువికెట్లు కోల్పోయినది.

వెస్ట్ ఇండీస్ జట్టులో మొదటిపారి టెస్టు పోటీలలో పాల్గొంటున్న సమర్థ వర్స్ చాలా సమర్థంగా బాట్ చేసి 70 పరుగులు చేశారు.

స్కోరు వివరాలు:

ఇంగ్లండు మొదటి ఇన్నింగ్సు—227 (గ్రాహమ్ 114, డెక్‌స్టర్ 25. అలెన్ 30 నాట్ అవుటు; హాల్ 69 పరుగులకు ఏడు).

వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్సు—

పి. హంట్ (స్థాథామ్)	7
ఆర్. కన్హాయ్ (రన్ అవుటు)	18
జి. సోబర్స్ (ట్రూమన్)	147
జె. సాలమన్ (అలెన్)	8
ఎస్. వర్స్ (ఇల్లింగ్ వర్త్)	70
ఎఫ్. సి. ఎమ్. అలెగ్జాండర్ (ట్రూమన్)	0
ఇ. మెక్‌మోరిస్ (బారింగన్)	78
ఆర్. స్కాట్ (ఇల్లింగ్ వర్త్)	6
కె. టి. రామధిన్ (స్థాథామ్)	5
సి. వాట్సన్ (స్థాథామ్)	8
డబ్లియు. హాల్ (నాట్ అవుటు)	0
ఎక్ స్ట్రా 16.	మొత్తం 353.

వికెట్లు పడిన విధము:
1-12, 2-56, 3-299, 4-329, 5-329, 6-329, 7-341, 8-347, 9-350.

బౌలింగ్ వివరాలు:

స్థాథామ్	32 1-8-76-3
ట్రూమన్	33 10-82-2
డెక్‌స్టర్	12-3-33-0
అలెన్	28-10-57-1
బారింగన్	21-7-3-8-1
ఇల్లింగ్ వర్త్	30-18-46-2

ఇంగ్లండు రెండవ ఇన్నింగ్సు—

జి. పుల్లన్ (నాట్ అవుటు)	40
ఎమ్. సి. కాజే (నాట్ అవుటు)	17
ఎక్ స్ట్రా 8.	మొత్తం వికెట్ నష్టం లేకుండా 65.

50 మైళ్ళ సైకిల్ పోటీలో బాబూ గెలుపు

హైదరాబాదు, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్ సైక్లింగు సంఘం నిర్వహించిన 50 మైళ్ళ సైకిల్ పోటీ(సీనియర్) లో షేక్ బాబూ (విజయవాడ) గెలిచారు. షేక్ బాబూ రెండుగంటల 39 నిమిషాల 50 సెకన్లలో గమ్యం చేరుకొన్నారు.

పి అలీబందా సైక్లింగ్ క్లబ్ ప్రతినిధి జాఫర్ షాఖాన్ రెండవ స్థానాన్ని, రైల్వేల ప్రతినిధి బి. బాలయ్య మూడవ స్థానాన్ని ఆక్రమించారు. ఈపోటీలో మొత్తం 14 మంది పాల్గొన్నారు.

జూనియర్స్ (18 సంవత్సరాలు వయసు కలిగినవారు) 30 మైళ్ళ సైకిల్ పోటీలో మంతాజ్ అహ్మద్ (ఎ. ఎమ్. సి. సి. క్లబ్. హైదరాబాదు) గెలిచారు. మంతాజ్ ఒకగంట 23 నిమిషాల 18.8 సెకన్లలో గమ్యం చేరుకొన్నారు.

మహమ్మద్ బిన్ అహ్మద్ (పి అలీబందా సైక్లింగ్ క్లబ్) రెండవస్థానము, ఫరూక్ షాఖాన్ (ఉస్మానియా విశ్వవిద్యాలయం) మూడవ స్థానము ఆక్రమించారు.

కొత్తజాతీయ, ఆసియా రికార్డుల స్థాపన

వ్యాయామ క్రీడల పోటీలలో రైల్వేలపై సర్వీసెస్ గెలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రైల్వేలజట్టుతో వ్యాయామ క్రీడల పోటీల్లో నేడు ఇక్కడి సర్వీసెస్‌జట్టు గెలుపొందింది. సర్వీసెస్ ప్రతినిధులు 141 పాయింట్లు సంపాదించగా రైల్వేలజట్టుకు 62 మాత్రమే లభించినవి.

ఈ పోటీలకు నిన్న రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రారంభోత్సవం జరిపారు. నేడు సమాప్తమైనది.

ఆఖరిరోజు కార్యక్రమంలో నాలుగు జాతీయ రికార్డులను, మూడు ఆసియా రికార్డులను అధిగమించడం జరిగినది.

సర్వీసెస్ ప్రతినిధి మహీందర్ సింగ్ 1,500 మీటర్లలో ఆసియా, జాతీయ రికార్డులను అధిగమించారు. ఆయనమూడునిమిషాల 55.7 సెకన్లలో 1500 మీటర్లు పరుగెత్తారు. వెనుకటి జాతీయరికార్డు మూడు నిమిషాల 56 సెకన్లు. ఆసియా రికార్డు సింగ్ స్థాపించినది. ఆసియారికార్డు మూడు నిమిషాల 56.2 సెకన్లు.

8,000 మీటర్లు స్టీపుల్ ఛేజ్‌లో పాన్‌సింగ్ కొత్తరికార్డు స్థాపించారు. ఆయన ఎనిమిది నిమిషాల 59 సెకన్లలో పరుగెత్తారు. పాన్‌సింగ్ స్థాపించిన వెనుకటి జాతీయ రికార్డు తొమ్మిది నిమిషాల 12.4 సెకన్లు. ఆసియా రికార్డు తొమ్మిది నిమిషాల మూడు సెకన్లు. ఎమ్. మా (పాకిస్తాన్) స్థాపించారు.

మరథన్‌లో రైల్వేల ప్రతినిధి గుల్జారాసింగ్ రెండు గంటల 31 నిమిషాల 44 సెకన్లలో గమ్యం చేరినారు. ఇది కొత్త ఆసియా రికార్డు.

4×100 మీటర్లు రిలే—సర్వీసెస్ జట్టు గెలిచినది. కాలం 42 సెకన్లు. వెనుకటి జాతీయ రికార్డుకన్న అర్ధ సెకను మెరుగు.

పోల్ వాల్ట్‌లో రుదీప్ సింగ్ గెలిచారు. ఎత్తు 12 అడుగుల ఆరు అంగుళాలు. లాంగ్ జంప్ బీర్ సింగ్, రామచంద్రన్ స్థాపించిన జాతీయ రికార్డు కన్న ఆర అంగుళం మెరుగు.

నిన్న రెండు ఆసియా రికార్డులు, మూడు జాతీయ రికార్డులు స్థాపించడం జరిగినది. వివరాలు ఇవి:

200 మీటర్లు—మిల్కాసింగ్ గెలిచారు. కాలం 21 సెకన్లు. మిల్కాలాగడ స్థాపించిన ఆసియా, జాతీయ రికార్డులను మించినది.

డిస్కస్ త్రో—బక్షీర్ సింగ్ గెలుపొందారు. దూరం 150 అడుగుల రెండు అంగుళాలు. షర్మన్ సింగ్ నెలకొల్పిన వెనుకటి జాతీయ రికార్డు 157 అడుగుల ఏడు అంగుళాలు. బక్షీన్ సింగ్ స్థాపించిన వెనుకటి ఆసియా రికార్డు 156 అడుగుల నాలుగు అంగుళాలు.

5,000 మీటర్లు—పాన్‌సింగ్ గెలిచారు. కాలం 14 నిమిషాల 46.4 సెకన్లు. ఆయన స్థాపించిన వెనుకటి జాతీయ రికార్డు 14 నిమిషాల 54 సెకన్లు.

బాలింగ్ వివరాలు:

స్థాథామ్	32 1-8-76-3
ట్రూమన్	33 10-82-2
డెక్‌స్టర్	12-3-33-0
అలెన్	28-10-57-1
బారింగన్	21-7-3-8-1
ఇల్లింగ్ వర్త్	30-18-46-2

ఇంగ్లండు రెండవ ఇన్నింగ్సు—

జి. పుల్లన్ (నాట్ అవుటు)	40
ఎమ్. సి. కాజే (నాట్ అవుటు)	17
ఎక్ స్ట్రా 8.	మొత్తం వికెట్ నష్టం లేకుండా 65.

వ్యవసాయేతర భూములపై పన్ను

బిల్లును సెలెక్టుకమిటీకి పంపాలని నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 18:— ఆంధ్రప్రదేశ్ శాసనసభవారు ఇవాళ వ్యవసాయేతర పనులకు ఉపయోగించే భూములపై పన్నువిధింపుకు ఉద్దేశించిన బిల్లును 15 మంది సభ్యులుగల సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపాలని నిశ్చయించారు.

ఈ బిల్లును ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రతిపాదించారు.

సెలెక్టుకమిటీలో శ్రీ కె. వి. రంగారెడ్డి (అధ్యక్షులు), వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి, శ్రీయుతులు మాధవరావు కేశవపాండె, గోపిడి నరసింహారెడ్డి, పి. గున్నయ్య, పి. వెంకటరమణప్ప, షేక్ మాలావాసాహెబ్, ఆర్. చంద్రా ఓబులరెడ్డి, కమ్మిళ్ల అప్పారావు, జి. నరసింహమూర్తి, రావి నారాయణరెడ్డి, పి. సత్యనారాయణ, వానిలాల్ గోపాల కృష్ణయ్య, పి. రాజగోపాల్ నాయుడు, యస్. రాములు సభ్యులుగా వున్నారు.

వ్యవసాయేతర పనులకు ఉపయోగించే భూములపై విధించే భూమి పన్నును రాష్ట్రము అంతటా ఒకే పద్ధతికి తెచ్చే దృక్పథంతో ప్రభుత్వం వారు ఈ బిల్లును ఎంకటించారు.

వర్తకానికి లేదా పరిశ్రమలకు ఉపయోగించే భూములపై పెంటు లేదా 3/5 వంతు పంటలకు పన్ను ప్రమాణం ఇల్లా వుంటుంది.

50 వేల జనాభావున్న ప్రాంతాలలో వాణిజ్యమునకు వినియోగించే భూములపై 50 నయా పైసలు, పరిశ్రమలకుపయోగించే భూములకు 25 నయా పైసలు, 25 వేలకు మించి 50 వేలలోపు జనాభావున్న ప్రాంతాలలో వాణిజ్యానికి ఉపయోగించేస్థలాలపై 30 నయా పైసలు, పరిశ్రమలకు ఉపయోగించే స్థలాలపై 15 నయా పైసలు, 5 వేలకు పైన 10 వేల లోపు జనాభాగల ప్రాంతాలలో 20 నయా పైసలు 10 నయా పైసలు, 5 వేల జనాభాకు మించనిప్రాంతాలలో 10 నయా పైసలు 5 నయా పైసలు పన్ను వసూలుచేస్తారు.

ఈబిల్లుపై జరిగినచర్చలో గ్రామీణ ప్రాంతాలను బిల్లునుంచి మినహాయించాలని పలువురు సభ్యులనూచించారు.

శ్రీయుతులు జి. యలమందారెడ్డి, పి. రాజగోపాల్ నాయుడు, డి. రామబ్రహ్మం, యల్. లక్ష్మణదాస, వానిలాల్, గోపాలకృష్ణయ్య, కె. కోటిరెడ్డి, వాగినేని వెంకయ్య చర్చలో పాల్గొన్నారు.

చర్చకు సమాధానమిస్తూ అన్నీ పన్నులు విధిస్తున్నారనే గోడవ తప్ప ఏదోరకముగా పన్ను ఎగవేసే వారు నూటికి 90 మందివుంటున్నారనీ, డబ్బు లేకుండా ప్రభుత్వము పనిచేయజాలదనీ ఉపముఖ్యమంత్రి చెప్పారు.

చిన్న నీటిపనుల పథకాలకు కేటాయింపులు అయిన మొత్తాలు

రాష్ట్ర బడ్జెట్ లోని మరికొన్ని వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20: 1960-61 సంవత్సరం బడ్జెట్‌లో 10 లక్షల రూపాయలూ అంతకు లోపూ మొత్తాలు కేటాయించబడిన ప్రాజెక్టుల వివరం: గొడిసుమ్మ ప్రాజెక్టు—10 లక్షలు. దెంకోడ ప్రాజెక్టు-10 లక్షలు, స్వర్ణ ప్రాజెక్టు-7 లక్షలు. పిడిగాం ప్రాజెక్టు-6½ లక్షలు. తోర్రిగడ్డ పంపింగ్ స్కీము-6 లక్షలు. జూరెలు ప్రాజెక్టు-6 లక్షలు. కనుపూరు కాలువ స్కీము-5 లక్షలు. కేటీఎల్ ప్రాజెక్టు-5 లక్షలు. ఖమ్మంపూరి ప్రాజెక్టు-4 లక్షలు. పంపరజర్ల మరు-2 లక్షలు. పట్టిగడ్డ ప్రాజెక్టు-3 లక్షలు. లంకసారం ప్రాజెక్టు-150 వేలు. రామకుర ప్రాజెక్టు-150 వేలు. సాలివాగు ప్రాజెక్టు-150 వేలు. బోయిలసారం ప్రాజెక్టు-138 వేలు. పరకసారం ప్రాజెక్టు-1 లక్ష. స్వర్ణముఖి ఎడమవైపు కాల్వ-1 లక్ష. కల్యాణి రిజర్వాయరు-1 లక్ష. బాహుదా రిజర్వాయరు-1 లక్ష. చెన్నరాయస్వామి గుడి ప్రాజెక్టు-75 వేలు. వరదరాజస్వామి ప్రాజెక్టు-50 వేలు. భీమవరపు పెద్దచెరువు-20 వేలు. వరాహ రిజర్వాయరు-10 వేలు. వల్లవాగు ప్రాజెక్టు-10 వేలు. పుద్దవాగు ప్రాజెక్టు-10 వేలు. వక్కలవాగు ప్రాజెక్టు-10 వేలు. దోర్నపలివాగు ప్రాజెక్టు-4 వేలు. పశ్చిమ గోదావరిజిల్లాలో ని కొనాగు మొదలైన గ్రామాలకు నీటివసతులు కలిగించేందుకు 125 వేలు.

రోడ్లు, వంతెనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20: వివిధ జిల్లాలలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి వచ్చే సంవత్సరపు బడ్జెటులో ఈ దిగువ విధంగా మొత్తాలు కేటాయింపు అయాయి.

తిరుపతిలో రామనారాయణగుయా ఆస్పత్రి తాలూకు కొత్త భవనాలకు 725 వేలు.

నిజామాబాదులో కొత్త ఆస్పత్రి నిర్మాణానికి 122 వందలు. కవాడీగుడాలో పుస్కోగుల భీమాపథకంక్రింద డిస్పెన్సరీ నిర్మాణానికి 40 వేలు.

గుంటిక్కల్లు, చీరాల, భీమవరములలో అగ్నిమాపకదళం కేంద్రాలు నెలకొల్పేందుకు 20 వేలు.

భద్రాచలంలో ఎక్కువ ఆదాయాలవారికి విశ్రాంతి గృహం కట్టించేందుకు 24 వేలు, తక్కువ ఆదాయాలవారికి విశ్రాంతి గృహం కట్టించేందుకు 24 వేలు. అమరావతిలో తక్కువ ఆదాయాలవారికి విశ్రాంతిగృహం కట్టించేందుకు 20 వేలు.

యాత్రా సమాచారకేంద్రాలు నెలకొల్పేందుకు 22 వేలు.

గోదావరి పాయలపైవంతెనలు

గోదావరి పాయ గౌతమిపై వంతెనకు 20,12,500 వశిష్టపై వంతెనకు ఒక లక్ష.

పుసుపంపేట-అలాగెడవు మధ్యగల పెద్దరస్తా స్థాయికి హెచ్చించేందుకు 25,100.

తేలినీల్లపై పెద్దరస్తాగాను ఆతిరికాలువపై వంతెన కట్టేందుకు 22,500 పెద్దరస్తాలో భాగంగా మడికి నుంచి వేపగిరి వరకూ ఆలమూరు కాలువకట్టు వెంబడి రోడ్డు వెడెంగుకు 1,57,500 వేపగిరి నుంచి బొమ్మూరుకు కంకర రోడ్డు వేయుటానికి 69,200 తణుకు దగ్గర రస్తాను పూరివిలపలగా కలపటానికి రోడ్డు వేసేందుకు 99 వేలు, బొమ్మూరు నుంచి హుకుంపేటకు కంకరరోడు వేయుటానికి 70

తాడేపల్లిగూడెం పురపాలక ఎన్నికలు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 17: పురపాలక సంఘ ఎన్నికలు మార్చి 7న జరుగుతాయి. మొత్తం 14 వార్డులలోని 16 స్థానాలకు 80 మంది అభ్యర్థులు దాఖలు చేశారు. పరిశీలన అనంతరం 22 మంది ఉపసంహరించుకున్నారు. 58 మంది పోటీ చేస్తున్నారు. ప్రచారం బాగా సాగుతోంది. పార్టీల మద్దతుతో కొందరు, స్వతంత్రులుగా అన్ని పార్టీలవారు పోటీలో ఉన్నారు.

విల్లింగ్‌డన్ హాస్పిటల్ నర్సింగు హోమ్స్, న్యూఢిల్లీ.

ఈ క్రింది ఉద్యోగులకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

రిజిస్ట్రార్లు - ఇద్దరు (నేత్రము, దౌషధం) అనుభవమైన అర్హతలు:—1959 ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టములోని షెడ్యూల్సులో పొందబడిన వివరింపబడినట్లు బేసిక్ యూనివర్శిటీ మెడికల్ అర్హతలున్నూ, ఎం.డి./మెడిసిన్ లేక డి.ఎల్.ఓ. వగైరాలవంటి పోస్టుగ్రాడ్యుయేటు అర్హతలు. వృత్తిలో కనీసము మూడు యేండ్ల అనుభవము, ఆ మూడు యేండ్లలోను కనీసము ఒక యేడాది కాలము గుర్తింపబడిన యే హాస్పిటలుగాని నైతిక లేక బౌద్ధసంస్థలో హౌస్ సర్జన్‌గా పని చేసియుండవలెను. అనుభవమైన అర్హతలు గల షెడ్యూల్డుకులములు/తెగల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును. జీతము: నెలకు రు. 800, స్కేలు రు. 800-25-875. మరియు కేంద్రప్రభుత్వం వారి రేట్లప్రకారం యితర అలవెన్సులు యివ్వబడును. హాస్పిటల్ కాంపౌండ్ లోనే అర్హులకు క్వార్టర్లు సింగిల్ క్వార్టర్లు కల్పించబడును. అభ్యర్థి కోర్టులలో వుండవలెను. ఉద్యోగ కాల పరిమితి: మూడు యేండ్ల కాలము. కనీస సంతృప్తికరమైన పనిపై ప్రతి యేట్రా పొడిగింపబడును.

హౌస్‌సర్జన్/ఫిజిషియను ముగ్గురు: అనుభవమైన అర్హతలు, 1959 ఇండియన్ మెడికల్ చట్టములోని షెడ్యూల్సులో కోరదగిన వివరింపబడినట్లు మెడికల్ క్వాలిఫికేషనులు పొందియుండవలెను. మెడికల్ ప్రాక్టీషనర్ రిజిస్టరు పొందియుండవలెను. గుర్తింపబడిన హాస్పిటల్‌లో ఒక యేడాది సర్వీసుగల అభ్యర్థి ప్రాధాన్యత యివ్వబడును. జీతము: యిరువదిమూడు రు. 150. ఆసుపత్రియం హాస్పిటల్ ఆవరణలో సింగిల్ క్వార్టర్ నివాసవసతి ఉచితముగను యిచ్చును.

మేట్రన్ - ఒకరు: అనుభవమైన అర్హతలు: మెట్రిక్యులేషన్ మరియు స్టేట్ గ్రేడ్ నర్సు మరియు మిడ్ వైఫ్‌గా వుంటూ కనీసము 5 యేండ్ల కాలము నర్సింగ్ సిస్టర్‌గా వున్న అనుభవము వుండవలెను. జీతము నెలకు రు. 200. స్కేలు రు. 200-10-300. మరియు రూల్సు ప్రకారము యివ్వవలసిన అలవెన్సులు హాస్పిటల్ నర్సెస్ హోస్టల్‌లో ఉచితమైన క్వార్టర్ నివాసవసతియు, నీరు, టైటింగు ఉచితంగాను యివ్వబడును.

స్టాఫ్ నర్సెస్ (లేడీస్)-ఎనిమిది మంది (రెసిడెంటు) జీతము రు 100-స్కేలు రు 100-5-125-6-185 మరియు నెలకు కట్టవు బత్తెము రు. 5, మెస్సింగ్ అలవెన్సు నెలకు రు. 30, కాంటెన్ సేటరీ అలవెన్సు నెలకు రు. 8-50 యూనిఫారము అలవెన్సు నెలకు రు. 6-25 వాకలి ఖర్చు నెలకు రు 4-50, హాస్పిటల్ ఆవరణంలో ఫర్నిష్‌డ్ సింగిల్ ఉచిత నివాసవసతి, నీరు, రెంటు ఉచితము. కనీస విద్యార్హతలు: గుర్తింపబడిన యే యూనివర్శిటీలోగాని, మెట్రిక్యులేషన్ లేక మెట్రిక్యులేషన్ పరీక్షకు సమానమైన పరీక్ష అయివుండవలెను. 'A' గ్రేడ్ నర్సుగా వుంటూ మిడ్ వైఫ్‌గా రిజిస్టరై, అర్హతలు పొందిన తరువాత ఆసుపత్రులో కొంత పనిచేసిన అనుభవము లిగియుండవలెను. ఇటి వారికి ప్రాధాన్యతను చూపబడును. దరఖాస్తుదారులు హాజరై వుండుటకు మరియు ఒప్పిదపత్రము పై సంతకము చేయుటకు ఆగస్టు నెలకు పైగా గైరు హాజరై వుండరాదు మరియు ఒప్పిదపత్రము, మెడికల్ ఫిట్‌నెట్ సర్టిఫికేట్ కూడ పొందియుండవలెను.

లేడీ స్టాఫ్ నర్సెస్-ఒకటి (నాన్ రెసిడెంటు) జీతము నెలకు రు. 70/ స్కేలు రు 70-5-100 మరియు నెలకు అలవెన్సులు రు. 55, ఇంటి అద్దె అలవెన్సు రు. 10, కాంటిన్ సేటరీ అలవెన్సు నెలకు రు. 5 యూనిఫారము అలవెన్సు నెలకు రు. 6-25 వాకలి అలవెన్సు నెలకు రు. 4-50 అర్హతలు: పైన తెలిపిన రెసిడెంటు స్టాఫ్ నర్సు అర్హతలే వుండవలెను. పగలు వారములో 8 గంటలు లేక ప్రతిదినము 6 గంటలే పని చేయుటకు వీలు ఆసుపత్రి ఆవరణములో నివసించుట తప్పనిసరి. ఈ ఉద్యోగము లన్నియు ప్రస్తుతానికి తాత్కాలికమైనవి. గాని, పొడిగింపబడుచుండవచ్చును.

పై ఉద్యోగములకు దరఖాస్తులు పంపువారు, అర్హత పరీక్షలో శాతము, తమ వయస్సు, విద్యార్హతలు, మతము, పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ, మొదలగు వివరములు తెలుపుచూ, వీరి యొక్క స్టాఫ్ సర్టిఫికేట్, మెడికల్ సూపరింటెండెంటు, విల్లింగ్‌డన్ హాస్పిటల్ & నర్సింగ్ హోమ్, న్యూఢిల్లీ, వారికి 25-2-60 తేదీ వారికి చేరేలు పంపవలెను. ఆ తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు ఆలోచింపబడవు.

DA-598 (26)

అవినీతి ఆరోపణలపై నిపుణుల దర్యాప్తు

ప్రజల కష్టాలు తెలుసుకునేమార్గం: రాజమండ్రిసభలో దేవరఖ్ సూచన

("ఆంధ్ర పత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, ఫిబ్రవరి 20: రమ రక్షణస్థానాలను ధైర్యంతో అధికారులకు తెలియచేసుటకు ప్రజలను ప్రోత్సహించటం అవసరమనీ, దీనినిగూర్చి నిపుణులసంఘం ప్రాథమికదర్యాప్తు జరిపినట్లయితే కొన్ని సందర్భాలలో అవినీతి బయటపడవచ్చనీ, విశ్వవిద్యాలయాల ధనసహాయసంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్ నేడు ఇక్కడి లయన్సు జరిగిన సన్మానం సందర్భంలో సూచించారు.

ప్రభుత్వ కళాశాలలకు ఉన్నవాటిని పునర్నిర్మించుకొని శ్రీ దేశముఖ్ ఇక్కడకు వచ్చారు. పురపాలక సంఘ మందిరంవద్ద ఆయనకు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. బాలాజీదాసు స్వాగతం చెప్పి, తోటి పట్టణాలను పరిచయంచేశారు. తరువాత పౌరసన్మానపత్రం సమర్పించారు. పురపాలకుడుగా శ్రీ దేశముఖ్ ప్రదర్శించిన శక్తిసామర్థ్యాలను సభలో ప్రస్తుతించారు. ప్రభుత్వకళాశాలలో విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇవ్వడానికి రు. 10 వేలు మంజూరు చేయదలచినట్లు పురపాలక సంఘం ప్రకటించింది.

శ్రీ దేశముఖ్ తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞత వెల్లడించి, అవినీతి పరులు విచారణకు ఒక సంఘాన్ని నియమించాలని లోగడ తాము చేసిన సూచన గూర్చి ప్రస్తావించారు. అది చాలా ముఖ్యమైన విషయమనీ, తమ కష్టనష్టాలను ధైర్యంతో అధికారులకు తెలియజేసుటకు ప్రజలను ప్రోత్సహించాలనీ అన్నారు. మంత్రులపైగాని, ఉన్నతాధికారులపైగాని, ముఖ్యమంత్రులకు లేక ప్రధానమంత్రికి సామాన్యులు ఫిర్యాదుచేయటం వాంఛనీయమైనపనిఅనీ, ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచెయ్యాలంటే శాసనసభలోని రాజకీయపక్షాలన్నీ కూడా కొన్ని నిబంధనలను పాటించాలని తెల్పారు.

పురపాలకసంఘ సభ్యులు శ్రీ వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య వందన సమర్పణం చేశారు.

అనంతరం శ్రీ దేశముఖ్ కేంద్రప్రాంతాలు పరిశోధనా సంస్థన్, శ్రీ మెర్ రామారావు చిత్రకళామందిరాన్ని సందర్శించారు. పాలకు పరిశోధనాసంస్థవద్ద సంస్థ డైరెక్టరు శ్రీ జి. ఎస్. మూర్తి ఆయనకు స్వాగతం చెప్పారు. చిత్రకళామందిరంవద్ద శ్రీయుతులు రామారావు డి. వెంకటరావు, విస్సా అప్పారావు స్వాగతం చెప్పారు. (వ్య. వి.)

విజయవాడ-హైదరాబాద్ డీలక్సు బస్సులు

విజయవాడ, ఫిబ్రవరి 21: ఇక్కడినుంచి హైదరాబాదుకు నిన్నటినుంచి డీలక్సు బస్సు సర్వీసు ప్రారంభమయింది.

డీలక్సు బస్సు ఇక్కడ ఉదయం 7.30కు బయలుదేరి మధ్యాహ్నం 2-30 హైదరాబాదు చేరుతుంది. అటునుంచి వచ్చేది ఇక్కడ 3 గంటలకు బయలుదేరి రాత్రి 10 గంటలకు ఇక్కడికి వస్తుంది.

మచిలీపట్నంనుంచి హైదరాబాదుకు పరాసరి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు కూడా నిన్నటినుంచే ప్రారంభమైంది.

ఈ రెండు రకాల బస్సులూ కూడా దారిలో కొన్నిచోట్ల మాత్రమే ఆగుతాయి. హైదరాబాదు విజయవాడల మధ్య ఇవి నర్కెడుపల్లి, సూర్యాపేట, కోడాడు, జగ్గయ్యపేట, నందిగామలలోనూ, విజయవాడ బందరుల మధ్య పుయ్యూరు, పామర్రులలోనూ మాత్రమే ఇవి ఆగుతాయి.

ఇజ్రేల్‌కు పాశ్చాత్య రాజ్యాల మద్దతు

నాజర్ నిశిత విమర్శ

యునైటెడ్ నేషన్స్, ఫిబ్రవరి 20: బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు ఇటీవల చేసిన ప్రకటనలు ఇజ్రేలు సమర్థిస్తున్నవని, పశ్చిమాసియా-మిత్రులు ఇజ్రేల్ సైఖరిని సమర్థించే తీర్మానాలను అవి బలపరచినవని సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడు విమర్శించారు.

మధ్య పశ్చిమాసియాలోని హోమాలో పేలాడి ప్రజలు పోలాన్న సభలో మాట్లాడుతూ, పశ్చిమదేశాలు, తన ప్రభుత్వము, తన మంత్రులు, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో ప్రతి ఒక్కరూ ఇజ్రేలుకు వ్యతిరేకమైన తీర్మానాలను తిరిగి సంపాదించుటకు ఇందుకు దక్షిణాఫ్రికా గురించి పోల్చి తెల్పారు.

"మూడు పాలస్తీనాను పారతిరస్కరించుటం నుంచి విముక్తి కలిగినట్లైతే మన హక్కులను కాపాడుకొనగలము" అని ఆయన అన్నారు. పశ్చిమదేశాలు పథకాలు మిన్నముట్టే మార్పు నివారణాలు చేశారు.

శ్రీ నాజర్ పాశ్చాత్యరాజ్యాలు ఇంతటి పక్షపాతధోరణిని చేపట్టుండవలదని పరిశీలకులు భావిస్తున్నారు.

రాజమండ్రి కాలేజికి లక్షన్నర మంజూరు

(1 వ పేజీ తరువాయి)

తెలుగువారి సంస్కృతిలో ఈ సంస్థ కలిగించిన చాలా చక్కగా వివరించింది; ఇదివరకు కూడా ఇట్లాగే వివరించినట్లు అభిప్రాయపడ్డాను."

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య పంపిన సందేశంలో ఇలా ఉన్నది: "ఈ సంవత్సరం జనవరి 1 న ప్రత్యేకకళాశాల కలిగిన రాష్ట్రాలలో ఆంధ్రరాష్ట్రం కూడా చేరినందుకు సంతోషించాను. ఈ ఉత్సవాలలో పాల్గొనలేనందుకు నాకు ఎంతగానో కొరత ఉన్నప్పటికీ పొరుగునే ఉన్నందుకు నేను పక్కనే ఉండలేక పోతున్నాను. ఉత్సవాలు జయప్రదంగా జరగాలని కోరుతున్నాను.

కార్యదర్శి శ్రీ వి. వి. సీతారామారావు నివేదిక సమర్పించారు. ప్రధాన అధ్యాపకులు శ్రీ కె. రాజమన్నార్ కళాశాల చరిత్రను వివరించారు. పిఠాపురం విద్యాసంస్థలు, రంగుచి ఇక్కడ సంస్కృతం, హిందీ, భూగర్భశాస్త్రాలలో బోధనసౌకర్యాలు ఏర్పాటు కొనగలవని, పాలనా-గ్రాడ్యుయేట్ కోర్సుల నిర్వహణకు ఈ సంస్థ ఎన్నికొనగలదని ఆశిస్తున్నామని తెల్పారు.

ఈ ఉత్సవాల సందర్భంలో సుమారు రు 50 వేలు వసూలు అయిందనీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడంకోసం కళాశాలకు నికరంగా రు 25 వేలు అందజేయటం జరుగుతుందనీ శ్రీ బులుసు పాపయ్యశాస్త్రి చెప్పారు. కళాశాలలో చదువే ఒక్క విద్యార్థినికి ప్రతి సంవత్సరం ఉపకారవేతనం ఇచ్చేందుకు పురపాలక సంఘం రు 10 వేలతో ఒక నిధి ఏర్పాటు చేయ్యాలని నిశ్చయించినట్లు సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ ప్రకటించారు.

కళాశాలకు స్వర్గీయ చిలకమర్తి లక్ష్మీనరసింహం, అడవి బాపిరాజు, భమిడిపాటి కామేశ్వరరావుగారల చిత్రపటాలు బహూకరింపబడాయి. మాజీ ప్రధానాధ్యాపకుడు శ్రీ కూల్ జే లిఖించిన ఆరు చిత్రపటాలు కూడా బహూకరింపబడాయి. సంయుక్త కార్యదర్శి శ్రీ పుణరాజారావు తన వాక్కోర్పిన పావనీర్ సమర్పించగా, శ్రీ దేశముఖ్ దానిని ఆవిష్కరించారు. కళాశాల పూర్వవిద్యార్థి, 98 సంవత్సరాల వయస్సుగల వృద్ధుడుఅయిన శ్రీ నల్లజర్ల పందుముఖి హనుమంతరావుకు, శ్రీ వల్లాది సూర్యనారాయణశాస్త్రికి శ్రీ దేశముఖ్ కిరీటాలు అలంకరించారు. వారు ఇద్దరు తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞతలు వెల్లడించారు.

శ్రీ దేశముఖ్ తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు: "ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఈ కళాశాలలో పని చేశారని వారు ఇదివరకు తెలియదు. వా భార్య జన్మస్థలమైన ఈ పట్టణానికి రాగలిగినందుకు పంతోషిస్తున్నాను. వా చిరకాల మిత్రుడు శ్రీ పి. ఎస్. రావు ఈ కళాశాలలో చదువుకున్నారు. ఆయన ద్వారానే ఈ పట్టణాన్ని గూర్చి విన్నాను. ఆంధ్రకళాశాలకు ఈ పట్టణం పాంస్కృతిక కేంద్రం. ఈ కళాశాల విద్యార్థులు క్రమశిక్షణకు భంగకరంగా ప్రవర్తించక పోతున్నారను నమ్మకం."

1956 లో గోదావరికి వచ్చిన వరదనుగూర్చి ప్రస్తావించి, ఆ వంద సంవత్సరాల ఈ కళాశాల శతవార్షికోత్సవాలు జరుగవలసినదని శ్రీ దేశముఖ్ తెల్పారు. అప్పుడు ఆయన కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా ఉన్నారు. పరిస్థితులు మరమ్మతు చేయించుటానికి కేంద్ర ప్రభుత్వం ఉదారంగా ధన సహాయం చేసింది. ఇక్కడి పరిశ్రమల అభివృద్ధికి చక్కని పదుపాయాలు ఉన్నాయనీ, పురపాలక సంఘం ప్రజలకు తగు సూచనలు, మరుగు పారుదల వసతులు కలిగించాలనీ శ్రీ దేశముఖ్ సూచించారు. కళాశాల అవసరాలను గూర్చి స్వాగతపత్రంలో పేర్కొన్న విషయాలను ప్రస్తావించి, నిధ్యాసంత్రి చేసిన వాగ్దానాలు అనులు కొనగలవని ఆశించారు.

కేంద్రసాంఘిక సంక్షేమ మంత్రి అధ్యక్షులు శ్రీమతి గుర్లా బాయి దేశముఖ్ విజ్ఞానశాస్త్రి. సాంస్కృతికి పరిస్థితులకు ప్రాధాన్యతనిస్తూ 15 సంవత్సరాలకు లోపుడిన వయస్సుగల పిల్లలందరికీ రాజ్యాంగరీత్యా విద్యా వసతులు కలిగించవలసి వున్నదనీ, ఈ కళాశాలవంటి సంస్థలు విధిగా అభివృద్ధి చెందగలవనీ చెప్పారు. గ్రామసీమలలో కూడా విద్యా సదుపాయాలు అధికం కావాలని సూచించారు.

సంయుక్త కార్యదర్శిని శ్రీ మతి అద్దేపల్లి వికకొనందుకని వందన సమర్పణం చేశారు. శ్రీ సి. రమణగ్నిశర్మ కళాశాలపై తాము రచించిన గీతం గానం చేశారు. విద్యార్థుల సంగీతకచేరి నిర్వహించారు. కుమారి లలితాంబ, మీనాక్షీనాట్యం ప్రదర్శించారు. కళాశాల విద్యార్థి ఉపకార వేతనాల నిధికి సహాయార్థం, రాష్ట్ర పచివాలయ సాంస్కృతిక సంఘంవారు నాటకం ప్రదర్శించారు.

రాష్ట్రపతి సందేశం

కళాశాల శతవార్షికోత్సవ సంవత్సరంలో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ పంపిన సందేశంలో ఇలా ఉన్నది: "ఈ ఉత్సవాలను పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, కార్యనిర్వాహకవర్గ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు అందజేస్తున్నాను. ఇలాంటి శుభసమయాలలోనే, గతంలో సాధించిన విజయాలను సమీక్షించుకొనేందుకు, ఇకమీదట నిర్వహించుకోవలసిన కార్యక్రమాలను రూపొందించుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఉత్సవాలు సరిగ్గా నూతనంగా కొనసాగాలనీ, వీటి వల్ల ఆ ప్రాంతంలో చైతన్యాన్ని కలిగించే శక్తులకు దోహదం కలుగవలదనీ ఆశిస్తున్నాను."

1962 లో ఎన్నికల నిర్వహణ: వారంరోజుల్లో పోలింగ్ పూర్తి

ఎన్నికోద్యోగుల నిర్ణయం

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

తెలుగుదేశం, ఫిబ్రవరి 20: 1962 లో జరుగనున్న ఎన్నికలలో పాల్గొనదలచిన వారంరోజులలో పూర్తికావాలన్న నిబంధన ప్రధాన ఎన్నికోద్యోగులు ఆమోదించారు. ఓటుపత్రాలపై గుర్తింపు పద్ధతిని ఈ ఎన్నికలు జరగాలనికూడా వీరు సూచించారు. అయితే గుర్తు మార్చు సౌకర్యాన్ని వినియోగించుకోవలసిన ప్రాంతాలలో మాత్రం పూర్వపు వోటింగ్ పద్ధతిని అనుసరిస్తారు.

నిన్నటి సమావేశం ఈ ఉద్యోగులు ఇక్కడ సమావేశమై ఎన్నికల నిర్వహణగురించి చర్చలు జరిపారు. ఎన్నికల కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆ సభలో ఎటువంటి గుప్తసంఘటనలు లేకుండా పోలింగ్ ఒక్కరోజున జయప్రదంగా పూర్తిచేయవలెనని, ఈ సారి జనరల్ ఎన్నికలలో దేశమంతటా పోలింగ్ వారంరోజులలో పూర్తిచేసి ఆ వెంటనే ఓట్లులెక్కించి ఫలితాలు ప్రకటించవలసి అభిప్రాయపడ్డాయి" అని శ్రీ సుందరం ఈ సమావేశం విశేషములతో అన్నారు.

ఓటర్ల జాబితాల సవరణ, పోలింగ్ సేషన్ల ఏర్పాటు, పోస్టుద్వారా ఓటుపత్రాలను పరిశీలించి చిరునామాను పిఠాపురంగా పంపడం ఈ మొదలైన విషయాలుకూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. ఎన్నికల జాబితా కనీసం మూడేళ్ళకు ఒకసారి సవరించాలని అంగీకరించారు.

మరో రెండురోజులపాటు ఈ సమావేశాలు కొనసాగుతాయి. డిప్యూటీ ఎన్నికల కమిషనర్ శ్రీ సుబ్రహ్మణ్యం ఎన్నికల కమీషన్ కార్యదర్శి, శ్రీ ఎస్. పి. రాయ్ వివిధరాష్ట్రాల ప్రధాన ఎన్నికోద్యోగులు తదితర ఉద్యోగులు కలసి 37 మంది ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

వార్తా పత్రికల వార్షిక నివేదికలు

ఈ 29 లోగా పంపాలని రిజిస్ట్రార్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: వార్తాపత్రికల నమోదుదారులు 1959 సంవత్సరానికి సమర్పించవలసిన వార్షిక నివేదికను (స్టేట్‌మెంటు) ఫిబ్రవరి 29 లోగా వార్తాపత్రికల రిజిస్ట్రారు కార్యాలయం వెడ్డో పత్రికా ప్రకటనను జారీ చేసింది.

"ఈ నివేదికను సమర్పించటానికి అనుమతించిన గడువును పొంచే వీలేదు. నిర్ణీత గడువులోపల ఈ వార్షిక నివేదికను సమర్పించటానికి నిరాకరించినా, నిర్లక్ష్యం చేసినా 19-కి సెక్షన్ క్రింద శిక్ష విధించవచ్చు. ఈ సెక్షన్ క్రింద రు. 500 దాకా జరిమానా గూడా వేయవచ్చు" అని ఈ ప్రకటనలో ఉంది.

ఈ వార్షిక నివేదికలను (స్టేట్‌మెంట్స్) పంపవలసిన పత్రికల (ఫారం)ను రిజిస్ట్రారు, తెలిసివున్న అన్ని పత్రికలకు పంపియే చేసివున్నారు.

ఒక పత్రికయొక్క అమ్మకం (సర్క్యులేషన్) రెండువేలకు మించివున్నప్పుడు వార్షిక నివేదికలను (స్టేట్‌మెంట్సు) చార్టర్డ్ అకౌంటెంటు భృతి (సర్టిఫై) పరచవలసి ఉంటుంది.

హాలీవుడ్ అగ్రనటుడు ఫ్రెడరిక్ మార్చ్ అరెస్టు

మద్యనిషేధచట్టంక్రింద ఆరోపణ: మధుర పోలీసులచే కారు గాలింపు

మధురై, ఫిబ్రవరి 21: మద్యనిషేధచట్టాన్ని తీవ్రంగా అతిక్రమించారనే ఆరోపణపై సుప్రసిద్ధ హాలీవుడ్ నటుడు ఫ్రెడరిక్ మార్చ్. ఆయన పత్నియగు (ఈ మెయిడా పిరినూతారు) రోస్సా వ్యాధిని కనుగొనేరీతిని ఇవి పెట్టిన సుప్రసిద్ధ అమెరికన్ డాక్టర్ క్రోసు, ఆయనభార్య, తగియిద్దరునున్న మధురకు దాదాపు వంద మైళ్ళదూరంలోవున్న లోయర్ క్యాంప్‌వద్ద అరెస్టు చెయ్యబడినట్లు యిక్కడకు వార్తలు చేరినవి.

ఈ రుసుకరిని గుడలూర్ పోలీసు స్టేషనుకు తీసుకొనివచ్చారు. 80 వేల రూపాయల జామీనుపై విడిని విడుదల చేశారు.

మార్చ్ బృందం పెరియార్ పరస్పర పద్ధతుల వ్యత్యాసగా రక్షణకేంద్రాన్ని సందర్శించి మధురకు ఒకటాక్సీలో తిరిగి వస్తున్నారు. "ఆటాక్సీ" దొంగ పారా చేరుటకు సాధారణంగా వినియోగించబడేది. దానికోసం పోలీసులు కొంత కాలం గాలించేస్తున్నారు. ఆటాక్సీలో వెళ్ళుచున్నారని, ఆటాక్సీవారు, మధురకు వస్తున్నారు. అవసరమైతే తన తిరిగి ప్రయాణానికి సమస్తమైన ఏర్పాట్లు చేసే పద్ధతి టాక్సీ అసలు సంగతి తెలుసుకొనుటకు మార్చ్ బృందం చాలా బాధపడింది. ఈ పద్ధతి ప్రతినిధి శ్రీ ఎస్. సుబ్రమణ్యం ఎక్కడయినా జామీనిస్తే ఆటాక్సీవారికి

ప్రకటన

మైసూరు రాష్ట్రములోని దక్షిణ కన్నడజిల్లా ఉడుపి వాస్తవ్యులు అస్సిస్ పాలిస్సు అను సుబ్బాయుడు యీనెల 22 వ తేదినుండి 28 తేదివరకు ప్రతిదినము పాయంత్రము 6 గంటలనుండి విశాఖపట్నం కె.బి.యం. హైస్కూలు ఆవరణలో బైబిలు పరమామృత పఠనం చేయగలరు. కావలసిన యెడల వచ్చి వినవలెనని కోరబడుచున్నారు. ఉపన్యాసములు యింగ్లీషులో యివ్వబడును. అవి తెలుగులోనికి తర్జుమా చేయబడును.

హెచ్. సి. పాంక్,
విశాఖపట్నం.

టెండరు నోటీసు

నూజివీడు పంచాయతి కిరణులలోను, పోలు చేయబడిన చెత్త బగ్గిరాను, కంపోస్టు డిపోకు తోలుటకు పంచాయితీ రబ్బిషుబండ్లు 8 కి మైలుబండ్లు 2 కి, దున్నలేక్కెడ్లు, డ్రైవర్లు 1960-61 సంవత్సరమునకు సప్లయి చేయుటకు గాను దీ. 29-2-60 సాయంకాలము 4 గంటలవరకు సీలు వేయబడిన టెండర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకోబడును. అదే రోజున 4-30 గంటలకు హాజరైన టెండరుదారు ఎదుటనున్న తెరువబడును. టెండరు మరతులు. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

యం. నత్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
పంచాయితీ ఆఫీసు, నూజివీడు.

అది ధీరజ్ ప్రెసిడెంట్



అందరికీ అనుకూలమైన పెన్!

పెద్దగా వ్రాసే గడ్డపాలు

'నిబ' పెరియు చుండే కాంతిమైన క్లిప్

బాగుగా పరిచేయబడిన అకర్షణీయమైన గొట్టము

ఏమాత్రమూ చిమర్చదు

పేరా అమికంగా కారదు

వివిధరకములు మరియు రంగులలో దొరకుచున్నది

సోల్ డిస్ట్రిబ్యూటర్లు
కిరన్ అండ్ కో.
బొంబాయి - కలకత్తా - మద్రాస
ఢిల్లీ - లక్నో - అహ్మదాబాద్
ప్రెసిడెంట్ పేరా వాడండి

శాసనసభ ప్రశ్నోత్తరాలు:

నాగార్జునసాగర్‌కు సిమెంటు సప్లయి

ధర పెరిగినందున అంచనాలు మారే సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 20: పూర్వం కంటే ఇప్పుడు సిమెంటు ధరలు పెరిగినందున నాగార్జున సాగర్ ప్రాజక్టు అంచనాలు మరో 8కోటి రూపాయలకు పెరగవచ్చునని తెలుస్తోంది.

అర్థిక మంత్రి శ్రీ కొత్తు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో శ్రీ టి. లక్ష్మీకాంతమ్మ ప్రశ్నకు సమాధానం ఇస్తూ సిమెంటు గ్రేడింగ్ కార్పొరేషన్ సిమెంటును గ్రేడ్ వన్ కిలో టన్నుకు 117-8-0 లు ధరన సరఫరా చేశారని కృష్ణా సీమెంటు ప్రొడక్ట్సువారు ఇచ్చిన 7 లు ముదరాసు లోబడి నాగార్జున సాగర్ ప్రాజక్టు అధికారులు ఈ ధరనే చెల్లిస్తున్నారని చెప్పారు. ఫారిన్ కార్పొరేషన్ ఇస్తున్న ధర ఎంతో తెలియవలసి ఉన్నది.

మరో ప్రశ్నకు సమాధానముగా టన్నుకు 4 కి లక్షల సిమెంటు తీసుకు చేయుటకు ఎల్లాంటి ఇబ్బందిలేదు జరుగలేదనీ డాము యూనిట్ నుండి సున్నము 65 లు, కోటల యూనిట్ నుండి 02.60 లు ధర ప్రతిపాదన ప్రాజక్టు అంచనాలు తయారైనవనీ మంత్రి తెలియజేశారు.

జోనల్ కవున్సిల్ నిర్ణయాలు

ముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య జోనల్ కవున్సిల్ నిర్ణయాలను సభకు అందజేస్తామని శ్రీ వారిలాల్ గోపాలకృష్ణయ్యకు తెలియజేశారు.

ప్రభుత్వ రంగములో పరిశ్రమల అభివృద్ధి వివిధ ప్రాంతాలలో సమంగా జరగాలని 1956 డిసెంబరు 22 వ తేదీన జరిగిన నిర్ణయములూ, ప్రస్తావించిన నిర్ణయములు, మెమోరాండములో పేర్కొన్నట్టి ప్రవృత్తి సమన్వయ సంఘంలో ప్రణాళికా సంఘం తరఫున సమాజ సంక్షేమ విభాగం ప్రతినిధి కలుపుకోవాలనే ప్రతిపాదనను మంత్రి ఆమోదించినవని ముఖ్య మంత్రి తెలియజేశారు.

తిరుపతి, తిరుమలదేవస్థానము

శ్రీ వంగి లేశ్వరప్పావు, విద్యావతి దేవి గార్లు ఎంబోసిడ్ ప్లాస్టిక్ పరికరములు, ఆప్షనులలో బిగించి, పాస్టిక్ స్టాండుతో, సుమారు 12000 ఇప్పటికే సప్లయి చేయుటకు 25-2-60 తేదీవరగాని లేక అంతకు ముందుగా గాని చేరునట్లు సీలు కవరులో టెండర్లు కోరబడుచున్నారు. వివరములకు: ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు టి. టి. దేవస్థానములు, తిరుపతి, తూర్పు జిల్లా వారికి వ్రాయగోరబడినది.

సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



ప్రదేశ్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు శ్రీ నరోత్తమ రెడ్డి

రష్యానుంచి కిరోసిన్ దిగుమతి

రాయిబారాలు సాగుతున్నవని కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: మూల్యం రూపాయి కిరోసిన్‌లో చెల్లించే పద్ధతి మీద పోలియోట్ యూనియన్‌నుంచి కిరోసిన్‌ను తెప్పించుకున్నారు పెట్రోలియమ్ ఎగుమతులు దిగుమతి చేసే సందర్భంలో పార్లమెంట్ గాయబారాలు చాలావరకు సమాధానమైనవి. సమస్యలు మాకు శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా సభలో ప్రకటించారు.

శ్రీ కె. ఆర్. ఆచార్య (పిఠాపురం) ప్రశ్నకు సమాధానమిస్తూ రష్యానుంచి ఒక లక్షటన్నుల కిరోసిన్ మాసెలకు తీసుకుపోతే చేయుచున్నారని ఆయన సూచించారు.

భారత ప్రభుత్వం ప్రస్తుతం పాలకు 18 కోట్ల రూపాయల విలువకలిగిన కిరోసిన్ మాసెలకు తీసుకుపోతే చేస్తున్నదని శ్రీ మాలవీయా చెప్పారు.

లడఖ్ ఉప్పుగనులు

చైనీయుల ఆక్రమణ వార్తలపై దర్యాప్తు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: లడఖ్ లోని చంతాన్ ఉప్పుగనులను చైనీయులు ఆక్రమించుకున్నారన్న వార్తలపై భారత పార్లమెంటు వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. వ్యాఖ్యానిస్తూ ఆ విషయమై ప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్నదని చెప్పారు.

ఆవార్త 'డాంక తిరుగుడు'గా తిరుగుతున్నదనీ, ఆ ప్రదేశం లడఖ్ లో బాగా లోతట్టున ఉన్నందువల్ల అది అసంభవంగా కనిపిస్తున్నదనీ ఆయన అన్నారు.

పాక్ - భారత్ ఆర్థిక చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: భారత, పాకిస్థాన్ శాఖల మంత్రులు మార్చి 22 వ తేదీనుంచి 25 వ తేదీ దాకా ఆర్థిక సమస్యలపై జరుగుతవని ఇవాళ్ళ ఇక్కడ తెలిసింది.

పాకిస్థాన్ ఆర్థిక మంత్రికి వ్రాసిన జాబులో పైన వివరించిన తేదీలలో యీ సమస్యలపై జరగాలని భారత ఆర్థికమంత్రి సూచించారు. మంత్రులిద్దరూ సమావేశమయ్యేముందు ఉభయ దేశాల అధికారుల సమావేశం జరగాలని కూడా భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సూచించారట.

ఆహుజా హత్య కేసు:

జూరీని తప్పుదారిన బెట్టే మాటలు

సెషన్స్ జడ్జి చెప్పినట్లు హైకోర్టు నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 18: కమాండర్ వాలంటైన్ హత్యకేసులో జూరీని విచారించిన సెషన్స్ జడ్జి జూరీ కేసు అంశాలను వివరించేటప్పుడు, జూరీని తప్పుదారిలో పెట్టే మాటలు కొన్ని అన్నారని హైకోర్టు రివిజన్ పిటిషన్ కేసు నిర్ణయించింది.

సెషన్స్ జడ్జి ఇచ్చిన తీర్పు చట్టబద్ధమైనదేనని ఆ కేసు విచారణ జరిపిన న్యాయమూర్తులు ఈ అంశాలపై ఉభయ వాదులు విన్న తర్వాత తమ అభిప్రాయం వ్యక్తంచేశారు.

పిటిషనర్ ప్రాసిక్యూటర్ శ్రీ చంద్రమాడ్కర్, ఆయనవాదాన్ని కొనసాగించిన తరువాత న్యాయమూర్తులు కోరారు.

కాంగ్రెసులో తిరిగి ప్రవేశం

పార్టీ కార్యవర్గం ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 19: ఈ మధ్య ఇక్కడ జరిగిన శాసన సభా సభ్యుల సమావేశం నిర్ణయం ప్రకారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు భూపతి పద్మభూషణ్ కాళేశ్వరరావు శాసన సభా కాంగ్రెసు పక్ష సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. కాంగ్రెసు పక్ష కార్యవర్గం ఆ రాజీనామాను అంగీకరించింది.

నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన పార్టీ కార్యవర్గ సమావేశం జరగింది. ఇంతకుముందు స్వతంత్ర పార్టీలో చేరిన శ్రీ కె. పున్నయ్య నేడు పీఠ మరల కాంగ్రెసులో చేర్పుకున్నారు.

వివిధ రైల్వేయండల పక్షాల ఎన్నికలకు అభ్యర్థులను కూడా పార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

ఈ కమిటీల ఎన్నికలకు అభ్యర్థులుగా శ్రీయుతులు హరిశ్చంద్ర ప్రసాద్, కె. ఎస్. నారాయణ, లక్కిలా పుల్లత్తిగ్గదాసు, యం. సత్యనారాయణ రాజు, పి. గోపాలరెడ్డి, యం. ఆర్. అప్పారావులు నిర్ణయింపబడ్డారు.

అధిక వ్యవసాయోత్పత్తికి అంగబలం వినియోగం

రాష్ట్రాలకు ప్రణాళికా సంఘం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి ఉపాధి సౌకర్యాలను పెంచి తద్వారా గ్రామీణుల ఆర్థిక స్థోమతు పెంపొందించడానికి అంగబలాన్ని (జనశక్తిని) వినియోగించుకు చేయుకు ప్రయత్నించాలని, ప్రణాళికా సంఘంవారు రాష్ట్రాలకు సూచించారు. ప్రతి గ్రామీణ ప్రాంతంలో అంగబలంద్వారా పూర్తిచేయదగిన పనుల సమగ్ర కార్యక్రమం తయారు చేసుకుని అమలు జరపాలని ప్రణాళిక సంఘం సూచనకు తత్పర్యం.

వ్యవసాయ కమతాలు చిన్నవిగా ఉండటం, అవి కూడా ఒకచోటలేక చెల్లాచెదరుగా ఉండటం, ఎక్కువ భాగం వర్షాధార ఆధారపడి ఉండటం చేత పంటలు సరిగా పండకపోవడం ఈ కారణాలవల్ల గ్రామాలలో ప్రజలకు వ్యవసాయం గిట్టుబాటుకాక ఏటికి ఏడాది పొడుగునా చేతినిండా పనిలేక ఆవస్థపడుతున్నారు. పనిలో పెద్ద నైపుణ్యం లేని కూలీలు పనిలేక నిరుద్యోగులుగా ఉండిపోవలసి వస్తుంది. దీనికితోడు జనాభా విశేషంగా పెరగడం గోరుచుట్టుపై రోకటిపోటులా ఉంది.

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి సౌకర్యాలను విస్తృతం చేసేందుకు శాస్త్రీయ పద్ధతిన పంచవర్ష ప్రణాళికల ద్వారా అమలు జరపదలచిన ముఖ్య కార్యక్రమాలు—నవీన పద్ధతులద్వారా పాంద్ర వ్యవసాయం, మిశ్రమ వ్యవసాయం. గ్రామీణ ఆర్థిక స్థితిని, పెరుగుదల ఉంటే పట్టణాలపైన ఆధారపడటం తగ్గటం అనుబంధం చేయడం. అనేక రకాల చిన్న పరిశ్రమల ద్వారా గ్రామాలలో వృత్తివ్యవస్థను వికేంద్రీకృతం చేయడం ఇత్యాది.

మనవ్యవలాన్ని సద్వినియోగం చేసుకోడానికి ప్రతి గ్రామ ప్రాంతాలలోనూ, పనులకు సంబంధించిన సమగ్ర కార్యక్రమాన్ని వేసుకోవడం అమలు జరుపుకోవాలనీ ప్రణాళికా సంఘం సూచించింది.

రాష్ట్రప్రభుత్వాల సిబ్బందికి ఇళ్లు

కేంద్రంచే మరో 80 లక్షల మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: రాష్ట్ర ప్రభుత్వాల సిబ్బందికి ఇళ్లు కట్టించే పథకానికి కేంద్రప్రభుత్వం మళ్ళీ 81.40 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

ఇట్లా సిబ్బందికి ఇళ్లు కట్టించే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సహా రాష్ట్రాలు నిర్వహిస్తున్నాయి. ఈమధ్య కేంద్రం ఈ రాష్ట్రాలకు 82 లక్షలు మంజూరు చేసివుంది.

ఆయా రాష్ట్రాలకు ఇప్పుడు కొత్తగా మంజూరైన అప్పు, మొత్తం ఈ పథకానికి కేటాయించిన అప్పు వివరం ఇట్లావుంది:

ఆంధ్రప్రదేశ్-13.70 లక్షలు; 40.15 లక్షలు. బీహార్-5 65 లక్షలు; 17.85 లక్షలు. కేరళ - 5.65; 17.85. మధ్యప్రదేశ్-28.60; 89 60. మద్రాస్ 8.4; 26.77 మైసూరు-4 80; 15 10. ఒరిస్సా-5 64; 17 85 రాజస్థాన్-5 64; 15 85. పశ్చిమ బెంగాల్-4 2; 13 28

డేనిష్ ప్రధాని మృతి

కోపన్‌హాగన్, ఫిబ్రవరి 19: డేనిష్ ప్రధానమంత్రి హెచ్. సి. హాన్సెన్ నిన్న రాత్రి మరణించారని అధికార ప్రకటన వెలువడింది. వయస్సు 48 సంవత్సరాలు. చాలా కాలంగా ఆయనకు గుండెజబ్బు - ఇబ్బుగా వుండి రాత్రి మరణించారు.

చౌకు ప్రధాని ఆహ్వానం:

కొద్దిమంది 'అమెరికన్ భక్తులు' మినహా నెహ్రూకు హార్దిక మద్దతు

చర్చలకంటె గత్యంతరం లేదు: లోక్‌సభలో చర్చల ధోరణి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: రాష్ట్రపతి ప్రసంగంపై లోక్‌సభలో అయిదు రోజులుగా జరుగుతున్న చర్చలో పలువురు వెంచీలవారు నేడు స్పష్టంగా పాల్గొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, రేపు సోమవారం నాడు ఈ చర్చకు సమాధానం ఇస్తారు.

చైనాలో డిల్లీకి రావలసినదిగా చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లైకి పంపిన ఆహ్వానాన్ని ఒక్క కాంగ్రెసువారి కొద్దిమంది ప్రతిపక్షాలు గూడా సమర్థించారు. చైనా దురాక్రమణను ఖండించనందుకు గాను శ్రీ భగవాన్ దిలిమి (కాం) కమ్యూనిస్టులపై విరుచుకుపడ్డారు. కమ్యూనిస్టుల దేశభక్తి అనుమానాస్పదమైనదని కొందరు వల్ల వాదన చాలాసార్లు తప్పుగా వ్యవహరించినప్పటికీ నేనిదగా మరో కాంగ్రెస్ పక్షీయుడు శ్రీ సుబ్బయ్య అంబళం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మిగతా లు, స్వతంత్రపార్టీకు కలగలుపు జరుగుతుందని అయినట్లు బుజువు కాకపోవడం వల్ల దక్షిణ ఆహారమండలాన్ని రద్దుచేయాలని శ్రీ వి. రామారెడ్డి సూచించారు. గత కొద్దిసంవత్సరాలుగా కేంద్రంలోను, పార్టీలోను కార్మికుల నీతి గతులు అంతరభిప్రాయ కొందలేనని కార్మికులు పరిశ్రమలకు ప్రభుత్వ సహకారం కోరుతూన్నప్పటికీ, యాజమాన్యం మేనేజరు, ప్రభుత్వోద్యోగుల పట్ల తూలనాడుతూ వస్తున్నారని శ్రీ పట్టాభి మూలంగా కార్మికులకు తెలిసిన సౌకర్యాలు లభించడంలేదని శ్రీ డి. పి. సుబ్లిక్ (కాం-బీహార్) తెలియజేశారు.

శ్రీ ఎ. వి. ఘురే మాట్లాడుతూ ఎవరో కొద్దిమంది "అమెరికన్ భక్తులు" మినహాయిస్తే నెహ్రూ ప్రధానికి పంపిన ఈ ఆహ్వానంతో మనమంతా నెహ్రూ యొక్క చైనా విధానంలో దేశం యావత్తూ ఆయనవెనుక వున్నదని స్పష్టం చేశారు. రాయబారాలతో ప్రతిష్ఠంభనమున్నవారు ఈ చైనా భారత వివాదాన్ని ప్రచ్ఛన్న యుద్ధంలోకి లాగజూస్తున్నారన్నారు.

భారత పాకిస్థాన్ సమిష్ట రక్షణకు ప్రతిఘటన

భారత పాకిస్థాన్ మధ్య సమిష్టి రక్షణను గురించిన ప్రతిపాదనను కొద్దిగా కాంగ్రెస్ పక్షాలు విన్నటి చర్చలో పూర్తిగా ప్రతిఘటించారు.

అది 'అర్థం పర్థం లేని అభూతకల్పన' అని శ్రీ బ్రజేశ్వర్ ప్రసాద్ అభివర్ణించారు.

శ్రీ చౌ ఎన్ లైకి పంపిన ఈ ఆహ్వానం భారత విధానానికి వ్యతిరేకమని శ్రీ యస్. యన్. ద్వివేది (పి. యస్. పి.) డా. రాం సుభగ్ సింగ్ గట్టిగా వాదించారు.

అయితే ఇద్దరు స్వతంత్ర పక్షాలు శ్రీయుతులు ఆర్. కె. ఖాదిల్‌కర్, పిబ్బన్‌లాల్ సక్సేనా, పండిత బజ్ బిహారీ (బ్రజేష్ (హిందూ మహాసభ) గారలు మాత్రం ఈ ఆహ్వానంలో తప్పేమీ కనిపించటం లేదన్నారు. చైనా ప్రధాని ఢిల్లీకి వచ్చినప్పుడు ఎవరైనా వ్యక్తిగత ప్రదర్శనలు జరిపితే అది 'జాతీయ స్వాతంత్ర్యానికి కొంగలదని శ్రీ పక్సేనా హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులలో చర్చలకంటే గత్యంతరం లేదని పండిత బ్రజ్ బిహారీ అన్నారు.

ఈ చర్చలు సమస్యపరం కాకపోతే 'ఇప్పుడిక తప్పనిసరిగా మిగ్గుల్ని యుద్ధరంగంలో కలుసుకోవలసి వస్తుందా' అని చైనాను చెప్పవలసినదిగా ప్రజలు ప్రధాన మంత్రిని కోరవలసి ఉంటుందని శ్రీ బ్రజేష్ తెలిపారు.

భద్రాచల ఆలయ ఉద్ధరణ సంఘం

పోషకుడుగా వుండేందుకు ముఖ్యమంత్రి అంగీకారం

హైదరాబాదు, ఫిబ్రవరి 18: భద్రాచలంలోని రామాలయమును పునరుద్ధరించి అభివృద్ధి చేయుటకు, అందు నిమిత్తము విరాళాలు, చందాలు వసూలు చేయుటకు రాష్ట్రప్రభుత్వము ఏర్పాటు చేసిన సంఘమునకు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు పోషకులుగా వుంటారు.

'శ్రీ భద్రాచల సీతారామాలయ పునరుద్ధరణ సంఘము' అని పేరుగల సంఘమునకు ధర్మదాయాల మంత్రి శ్రీ కిలారి చంద్రమౌళి అధ్యక్షులుగా వుంటారు. శ్రీ సి. కోటేశ్వరరావును కార్యదర్శిగనూ, కోశాధికారిగనూ నియమించారు.

సభ్యులపేర్లు: శ్రీయుతులు టి. వి. రాఘవయ్య, జి. ఎస్. రాజు, మాజేటి రామమోహనరావు, టి. జాలయ్య, సి. హనుమయ్య, ఏకా అంజనేయులు, యార్లగడ్డ రామనాథబాబు, ఏం. హరీంద్రప్రసాద్, సి. హెచ్. వి. పి. సూర్యరాజు, రేబాల లక్ష్మీపతిరెడ్డి, మేడా రామయ్యచెట్టి, ఎం. రమణారెడ్డి, కశిరెడ్డి వెంకటరెడ్డి, పేరాల కొండయ్య, పి. వి. సుబ్బారెడ్డి, ద్విభాష్యం సూర్యనారాయణమూర్తి (తూర్పు గోదావరి), వాయుపూడి బాబూరావు (కాకినాడ), ఎస్. కె. పి. కె. సత్యనారాయణరావు (కపిశేశ్వరపురం), పెండ్యాలవంటవారాయుడు (కాకినాడ), రాజాగోవిందులాల్ పిట్టీ (హైద్రాబాద్), బంకులాల్ బ్రదూకా (హైదరాబాదు), బూరుగుపల్లి ఈశ్వరయ్య (హైదరాబాద్), బి. శంకరలాల్ (హైదరాబాద్), ఎస్. సత్యనారాయణగుప్త (సికింద్రాబాద్), శ్రీమతి రాణీసరళా దేవి (వనపర్తి) సికింద్రాబాద్, ఆర్. యస్. నాయక్ (హైదరాబాద్), శ్రీమతి ఎ. కె. నాయుడు (హైదరాబాద్), శ్రీమతి ఎల్. ఎన్. గుప్త (హైదరాబాద్), శ్రీజి. కె. వెంకటరావు (ఖమ్మం), శ్రీమతి వాణీ రమణారావు (భద్రాచలం), శ్రీ కోటపెట్టి హరిదాసులు (బెంగుళూరు). శ్రీ వై. వెంకటేశ్వరరావు (వరంగల్లు), శ్రీ జి. జగ్గారావు (చాట్ల నరసింగపురం.)

అవసరమైతే మరికొంతమందిని సభ్యులుగా చేర్చుకొనుటకు ఈ సంఘానికి అధికారం వుంది. శ్రీ ఫిబ్రవరి 17 నుండి వారలకు సెలవులో నిధి వసూలును పూర్తిచేయాలని సంఘంవారు అనుకుంటున్నారు. అధ్యక్షులు చెప్పిన ప్రాతపూర్వకముగా అధికారం పొందిన వారిద్వారా మాత్రమే వసూళ్లు జరుగుతాయి.

మంత్రుల పర్యటన

హైదరాబాదు, ఫిబ్రవరి 16: రాష్ట్ర ప్రణాళికాశాఖా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఫిబ్రవరి 22 వ తేదీ బాయంత్రం 5 గంటలకు బయలుదేరి యాదగిరిగుట్టకి, అక్కడికి వెళ్ళి అదేరోజు రాత్రి హైద్రాబాదుకు తిరిగివస్తారు.

అయిన మార్చి 4 వ తేదీ మధ్యాహ్నం విమానంలో బయలుదేరి కొల్లాపూరు వెళతారు. అచ్చట జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొని మార్చి 7 వ తేదీ మధ్యాహ్నం హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

రాష్ట్ర ఆహారశాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి 18 వ తేదీ సాయంత్రం 4 గంటలకు బయలుదేరి ఘనపురం (వరంగల్ జిల్లా) వెడతారు. తిరిగి అదేరోజు రాత్రికి హైదరాబాదు చేరుకుంటారు.

హెచ్చరిక

నాయిలీ పాడు తిరుగా, దాకిలేపల్లిలో వుండు కొండ్రెడ్డిగారి సుబ్బారెడ్డి వారు అవిధిక్తి తండ్రి. అతనికి 80 సంవత్సరములు వయస్సు మీరినది. వృద్ధాప్యమువల్ల అతనికి మతిస్థిమితము లేదు. గాన అతని పేరిట స్వాధీనములో లేదు. గాన అతని పేరిట ఎవరుగాని, ప్రలోభాలు దాదాదిన విక్రయములు వాసకొన్న అవి చెల్లవేరు.

కొండ్రెడ్డిగారి వెంకట్రెడ్డి,
చాకిలేపల్లి.

వధువు కావలెను

ఆస్తిపాస్తులు కలిగి సంపాదనలోనున్న 23 సంవత్సరముల వయస్సుగల బ్రాహ్మణ కన్య, చిరకాలశాఖకు చెందిన అందమైన ఆంధ్ర యువకునకు అనికాలు నుంచి వివాహమునకు కన్యకావలెను. సరిసమాన కులవారు కూడ దరఖాస్తు చేయవచ్చును. తమ దరఖాస్తులతో అధునాతనమైన ఫోటో జాతక చక్రము కూడ జతపరచి పంపుట సుముఖము. బాక్సు నెం. 624 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

మీ స్వగృహమే! .... తప్పకరండి!

శ్రీ వెంకటేశ్వర లంచ్ హోమ్

భోజన, విశ్రాంతి భవనము

హైదరాబాదు, సికిందరాబాదు ముఖ్యగా, సెక్రటేరియట్, అకౌంటెంటు జనరల్ ఆఫీసులకు సమీపముగా నున్నది.

సెక్రటేరియట్ రోడ్, ఫోన్: 34217 హైదరాబాద్ (A P.)

Saba—

సైనోల్

కండ్లనొప్పులు, మరియు అనేక, కంటిబాధలకు లాభకరమైన ఔషధము, లక్షలాదిమంది లాభము పొందుచున్నారు=

సైనోల్ కాజల్

కండ్లను మంచిగా ఆరోగ్యమైనదిగా సుందరముగా చేయును

దిల్లీ కెమికల్స్ - ౪ - దరియాగంజ్ - దిల్లీ

ఆల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్స్ - మూలన్ ట్రేడర్స్ - అం. దరియాగంజ్ దిల్లీ

Prabhat, Delhi.

హోల్ - ఏజెంటు:
మెసర్స్: జె. పి. గుప్తా & సన్స్, సైదాబాద్ సాహీ రోడ్, హైదరాబాద్

సారిడన్ నొప్పిని త్వరితముగ మరియు నిరపాయముగ పోగొట్టును!

నొప్పులతో అవసరమగు బాధపడకండి. ఏమాత్రం రోజంతా సారిడన్ వాడితే మీకు త్వరితముగ ఉపశమనము కలుగుతుంది!

సారిడన్‌తో పాటు కలిగించే మందులు తేర్పుపడలేదు. కనుక అది గుండెను లేక జీర్ణశక్తిని పాడుచేయలేదు. దానితోటి మందుల ప్రత్యేకమైన కంయిక వలన అది మూడు విధముగా అద్భుతమైన పనిచేస్తుంది—నొప్పిని పోగొట్టును, విశ్రాంతి నిచ్చును మరియు నవోత్సాహము చేకూర్చును!

తలనొప్పులు, ఒళ్లు నొప్పులు, పంటినొప్పి మరియు ఇతర మామూలు నొప్పులనుండి త్వరితముగ ఉపశమనము పొందుటకు నిరపాయముగ నొప్పి పోగొట్టే సారిడన్ వాడండి!

ఒకే ఒక బిళ్ల చాలును
ఒక బిళ్ల వెల 12 నయా పైసలు

• సారిడన్ పరిశుభ్రమైన కాగితములో వేరితో తాకకుండా ప్యాకుచేయబడినది
• సారిడన్ బిళ్ల వెల 12 నయా పైసలు మాత్రమే
• రాత్రి సమయములో ఒక సారిడన్ బిళ్ల పెద్దవారికి పూర్తి మోతాదు

JWT VT. 89

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

బిడ్డకు తల్లి తరువాత తల్లి కంటిది

గ్రైప్‌నాల్

సౌఖ్యానందములను కోరని వారెవరు? ప్రతీవారూ. బిడ్డసహజాలాంటి తల్లి చేతులులేక గంట మ్రోగించుటకంటే బిడ్డకు ఎక్కువ సంతృప్తికరమైన దేదీ కాని ఇవి ఇంద్రియములకు మాత్రమే ఆనందమును గలిగించును.

అంతర్గత సౌఖ్యానందముల విషయ మేమిటి? వీటిని బిడ్డకు బాగుగా ఇది కలిగించుచున్నది.

మీ బిడ్డలకు గల ఆకర్షిత దారలు, పక్షు వచ్చుచున్నప్పుడు కలిగే నీళ్ల విరేచనములు సహా నివారించుటకు. సౌమ్యమైన గుణకారియగునట్టి మిక్స్చర్ గ్రైప్‌నాల్ వాడండి

జండూ

గ్రైప్‌నాల్

ఎంతో సౌమ్యమైనది ... చాలా గుణకారి

జండూ ఫార్మసుటికల్ వర్క్సు లిమిటెడ్
గోకలే రోడ్, నార్త్.. బొంబాయి-28

Gripnol Z 50A

పబ్లిషర్లు: మెసర్సు దామోదరి & కంపెనీ, 118, వయనప్పబాయికి విధి, మద్రాసు-8.
ప్రాంచి: నెం. 159, అప్పనకొర వీధి, కోయంబుత్తూరు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7 Thambuchetty Street., Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 2544 &21747., Hyderabad 5703.

THY-3 TEL.

మాకు హమామ్ ఇష్టము... అని అందరూ అంటున్నారు



మృదువైన, మెత్తని, నునుగు..
దాని మార్దవ కరమైన సుందరమునకు ధన్యవాదాలు
అది పరిశుభ్రపరచుచూ హాయిని గలిగించును...
హమామ్ వాడుటకు చాలా మంచిది మరియు పరిమళమైనది!
చాలా కాలము నిలవుండును...
అది చాలా పొదుపైనది!

కుటుంబమంతటికీ హమామ్ ఇష్టము

హమామ్
హాయిగాను పరిశుభ్రమైన సువాసనగాను వుండండి



అంటూటా ఉత్పత్తి - కనుక అది మంచిది అని మీకు తెలియును!